RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



01 ఫిబ్రవరి 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:207

## రాబోయే వందేళ్ల పాటు సేవలు అందించబోయే

## ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి









**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** శతాబ్ద కాలపు చరిత్ర.. రాబోయే వందేళ్ల పాటు సేవలు అందించబోయే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి నూతన నిర్మాణ మహోజ్వల ఘట్టానికి అడుగుపడింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దామోదర రాజనర్సింహ , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , సలహాదారులు కే.కేశవరావు , వేం నరేందర్ రెడ్డి తో కలిసి గోషామహల్ స్టేడియం ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల కొత్త భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అఫ్జల్‌గంజ్‌లోని ప్రస్తుత ఆసుపత్రిని మరింత ఆధునిక సౌకర్యాలతో వచ్చే వందేళ్లకు సరిపడా మౌలిక సదుపాయాలతో కొత్త ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడం పట్ల వైద్యులు సంతోషం వ్యక్తం చేశారు.మొత్తంగా 26 ఎకరాల ప్రాంగణంలో 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం మేరకు భవన నిర్మాణాలు చేపట్టనుండగా, ఈ ఆసుపత్రిలో 2 వేల పడకలతో 29 మేజర్, 12 మైనర్ ఆపరేషన్ థియేటర్స్ వంటి సర్వ హంగులను సమకూర్చనున్నారు. ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత ముఖ్యమంత్రి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వైద్యులతో కలిసి ఆసుపత్రి నమూనాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటీరెడ్డి వెంకటరెడ్డి ,పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రభుత్వ సలహాదారు కేశవరావ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ,కాంగ్రెస్ నాయకులు రోహిణ్‌రెడ్డి ,మమతా సంతోష్‌గుప్తా , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ తో పాటు ఉస్మానియా జనరల్ హాస్పిటల్, సూపరిడెంట్ డా॥ రాకేశ్ సహాయి,డా॥ బి.నాగేందర్ డెంటల్‌హాస్పిటల్ ప్రిన్సిపల్ ఎస్ఎస్ యాదవ్ ,నిలోఫర్ హాస్పిటల్ సూపరిడెంట్ డా॥ ఎన్ రవికుమార్ మరియు డా॥ పాండునాయక్ ,ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఆర్ఎంఓలు డా॥ఎం.జయక్రిష్ణ ,డా॥ సిద్దిఖి, డా॥ మహమ్మద్ రఫీ,డా॥ కవిత, డా॥మునావర్, తెలంగాణా ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షులు డా॥ నరహరి,ప్రధాన కార్యదర్శిడా॥లాలుప్రసాద్‌రాథోడ్ ,కోశాధికారి రవుఫ్‌పలువురుఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన

### తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఉస్మానియా ఆసుపత్రి యూనిట్-1



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారంనాడు , ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందిన దేశంలోనే అతి పురాతనమైన ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా, గత కొన్ని సంవత్సరాలుగా ఎందరో వైద్యులు మరియు వైద్య సిబ్బంది కలిసి ఎన్నో అద్భుతమైన పోరాటాలు చేశారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదు, ఎందరో మహానుభావులు చేసిన కృషి ఫలితంగా నేడు ఈరోజు ఒక అద్భుతమైన నూతన ఉస్మానియా ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం అంకురార్పణ చేసింది.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తరపున అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి తెలంగాణ వైద్యుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

ఇది ముందు తరాల వారికి ఎంతో మేలు చేస్తుంది. ఉస్మానియా ఆసుపత్రి సేవలు మరింత మెరుగు పరిచేందుకు ఈ నిర్ణయం తోడ్పడుతుంది.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ

తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం
ఉస్మానియా ఆసుపత్రి యూనిట్-1
డా॥ క్రిష్ణ రెడ్డి ప్రెసిడెంట్
డా॥ రంగ అజ్మీరా జనరల్ సెక్రెటరీ ,డా॥ డి.రమేష్ వైస్ ప్రెసిడెంట్
డా॥ పల్లమ్ ప్రవణ్ జీసీ మెంబర్
డా॥ బి.రమేష్ జీసీమెంబర్
డా॥ ఎ.లక్ష్మీ నారాయణ జీసీ మెంబర్
డా॥ కె.హరిప్రియ ఈసీ మెంబర్
డా॥ రజినీకాంత్ సీఈసీ మెంబర్

## 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు

### ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది

### ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రదాని మోడీ



న్యూఢిల్లీ జనవరి 31 : పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏడీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు. సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు.ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు. 'మనది పిన్న వయస్క దేశం ఒ ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారు ఒ వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలో మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

ప్రజాబలం

01 ఫిబ్రవరి 2025 శనివారం

# ఆదివాసీలకు అన్యాయం!

టూరిజం అభివృద్ధి పేరుతో 'విజన్ 2047'లో భాగంగా 1/70 చట్ట సవరణకు రాష్ట్ర కుటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఇటీవల జరిగిన టూరిజం ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులో సభాపతి అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి కోసం హోటళ్లు, రెస్టారెంట్లు, పార్కులకు పెట్టుబడులు పెట్టాలంటే 1/70 చట్ట సవరణకు రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం లోతైన అధ్యయనం చేయాలని ప్రకటించడం ఆదివాసీలకు తీవ్ర ద్రోహం చేయడమే. పైగా షెడ్యూల్ ఏరియాలో టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డంగా ఉందని, చట్టం సవరించాలని కూడా అయ్యన్న పాత్రుడు పేర్కొనడం%ఔ%వ్యక్తిగత అభిప్రాయమో లేక కూటమి ప్రభుత్వ విధానమో స్పష్టం చేయడం అవసరం. 2000 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరు ఏజెన్సీలోని చింతపల్లి జర్రేలలో ఉన్న 515 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాల తవ్వకాలకు దుబారు కంపెనీతో ఒప్పందం చేసుకుని గిరిజన సలహా మండలిలో 1/70 చట్టం సవరించడానికి పూనుకున్నారు. అప్పటి సిపిఎం భద్రాచలం ఎంఎల్ఎ సున్నం రాజయ్య మాత్రమే 1/70 చట్టం రక్షణకు నికరంగా నిలబడ్డారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా నిలబడి అధికారం వచ్చిన వెంటనే 2006లో ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి రూ.8000 కోట్లతో రాస్ ఆల్ ఖైమ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆదివాసి గిరిజన సంఘం, వివిధ ఆదివాసీ సంఘాలు, సిపిఎం, వామపక్ష పార్టీల అండతో చేసిన సుమారు 20 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో బాక్సైట్ తవ్వకాల ఒప్పందాలు రద్దు చేయడమైనది. 1/70 చట్టం అమలులో ఉండగానే అరకు, పాడేరు, చింతపల్లి, రంపచోడవరం, జీలుగుమిల్లి, పార్వతీపురం, మన్యం జిల్లాలో, ఇతర ప్రాంతాలలో బినామీ పేర్లతో లాడ్జీలు, షాపింగ్ కాంప్లెక్సులు, రిసార్టుల నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. అల్లూరి జిల్లా చింతపల్లి, ఎర్రవరం, పెదకోట, మన్యం జిల్లా సాలూరు, అనకాపల్లి జిల్లా చింతలపూడి దగ్గర హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్ట్, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంకాయవారిపాలెం దగ్గర ఆయుధ కర్మాగారం నిర్మాణానికి 1/70 చట్టం ఉల్లంఘించి ఒప్పందం చేసుకుని వేల ఎకరాల భూములు, అడవులు ధారాదత్తం చేస్తున్నది. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో 3000 ఎకరాల పరిధిలోని అదాని ఆయుధ కర్మాగారం నిర్మాణానికి ఆదివాసీల హక్కులను ఉల్లంఘించి నిర్మాణం ముమ్మరం చేసింది. గత ప్రభుత్వం చేసిన ఒప్పందాలనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ఆదివాసీల హక్కులను ధ్వంసం చేస్తున్నది.1970లో ఆదివాసీల పోరాట ఫలితంగా ఆదివాసీ అభివృద్ధి కోసం 1/70 చట్టాన్ని సాధించాం. నేడు పెట్టుబడిదారుల అభివృద్ధి కోసం ఆ చట్టాన్ని సవరించేందుకు కుట్ర చేస్తున్నారు. షెడ్యూల్ ప్రాంత చట్టమైన 1/70లో కలుగచేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు చెయ్యాలన్నా తొలగించాలన్నా రాష్ట్రపతికే అధికారం ఉన్నది. షెడ్యూల్ ప్రాంతంలో గ్రామసభ అధికారాలు, కేంద్ర అటవీ పర్యావరణ చట్టాన్ని సవరించి షెడ్యూల్ ప్రాంతంలో విస్తృతమైన అధికారాలు ఉన్న పీసా చట్టం అధికారాలు, 2006 వామపక్షాలు ఒత్తిడితో తెచ్చిన ఆటవీ హక్కుల చట్ట అధికారాలు ఇటీవలి కేంద్ర బిజెపి ప్రభుత్వం తొలగించింది. ఆ అంశాలనే ఇప్పుడు అయ్యన్న పాత్రుడు మాట్లాడారు. కేంద్ర బిజెపి, రాష్ట్ర తెలుగుదేశం కూటమి ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను తొలగించేందుకు చేస్తున్న కుట్రలను ఆదివాసీలు తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. అరకు ఎన్నికల సభలో చంద్రబాబు నాయుడు జీవో నంబర్ 3 చట్టబద్ధతకు హామీనిచ్చి ఏడు నెలలు గడిచినా అతీగతీ లేదు. ఎన్నికల హామీ ప్రకారం ఏజెన్సీ షెడ్యూల్ ఏరియాలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక సాధనకు, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదలకు పోరాటం చేస్తున్న ఆదివాసీల సమస్యలను పరిష్కరించనేలేదు. పైగా ఆదివాసీ భూములకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టాన్ని సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆదివాసీ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ఆదివాసీలతో పాటు అందరం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాల్సి వుంది.

## సేవలు మరువలేనివి.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్ గౌరిశెట్టి బాలచంద్రం ఉద్యోగ విరమణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి -31,(ప్రజాబలం ప్రతినిధి)**ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ , అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై మాట్లాడారు.ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ శాఖలో దాదాపు 32 ఏండ్ల సేవలు అందించారని వివరించారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాధాభాయ్, రాజేశ్వర్, జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసిన సిందే చంద్రం.



**గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** తెలంగాణ ప్రధాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని బి ఆర్ ఎస్ సోషల్ మీడియా హార్డ్ కోర్ రాష్ట్ర సీనియర్ కార్యకర్త, సిందే చంద్రం ఎర్రవల్లి లోని ఆయన నివాసం లో కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది విఫల పాలన పట్ల ప్రజల్లో ఏర్పడుతున్న వ్యతిరేకతను కెసిఆర్ గారికి చంద్రం వివరించారు.. తనతో ముచ్చటించిన కెసిఆర్ గారికి సిందే చంద్రం కృతజ్ఞతలు తెలిపారు.. రాబోయే రోజుల్లో బీ ఆర్ ఎస్ హవా ఖాయమని ఆయన పేర్కొన్నారు.

## బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకల నిర్వహణ.భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు.
అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.
అనంతరం వి ఐ పి గెస్ట్ హౌస్ లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు.వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్,ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108,అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్,హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.
ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్,తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్,పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## రవీందర్ గౌడ్ ను ఘనంగా సత్కరించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ ఎమ్మెల్యేలు,



గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :- మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీని బి. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాములో అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపించి,రెండు సార్లు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించి
,గత ప్రభుత్వం లో మెదక్ జిల్లా ఉత్తమ చైర్మన్ గా అవార్డు అందుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ ను ఈరోజు తెలంగాణ భవన్ లో ఆత్మీయ సన్మానం నిర్వహించి శాలు వాతో సత్కరించిన గౌరవ బి. ఆర్. ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ,ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి , మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ,రాష్ట్ర స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**శుక్రవారంనాడు ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవాన నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. ఇందులో భాగంగా నన్ను తూర్పు -ఉత్తర మూల భూమి పూజ చేయడానికి అవకాశం కల్పించటం ,తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ,ఉస్మానియా పూర్వవిద్యార్థిగా నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను .
ఈ చారిత్రక ఘట్టంలో భాగస్వామ్యం కావడానికి ముక్కోటి దేవుల్లా కృపకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే, ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి, ఆరోగ్య కార్యదర్శి క్రిస్టీన మేడం
కి, డీఎంఇ డాక్టర్ నరేంద్ర కుమార్ కి, మరియు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.
ఈ కొత్త భవనం ప్రజలకు త్వరలో అధునాతన వైద్య సేవలు అందించాలని ఆశిస్తూ, అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను
డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్
సెక్రటరీ జనరల్
తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం.

# పరమ పవిత్రం...

# మాఘమాస అరుణోదయ స్నానం

హైందవ సాంప్రదాయంను అనుసరించి ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంది. మాఘ ఫాల్గుణాలు శిశిర రుతువులో ఉంటాయి. సంవ త్సరంలో పదవ మాసమూ, హేమంత రుతువులోని రెండో మాసమూ అయిన పుష్యం తెలుగు వారికి శూన్యమాసం. సంవత్స రంలోని నాలుగవ మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండవ మాసమూ అయిన ఆషాఢం కూడా తెలుగు వారికి శూన్య మాసమే. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరానివి. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి, మరు సంవత్సరం రెండవ పాదంలో వచ్చే ఆషాఢానికీ మధ్య ఆయిదు మాసాల తేడా ఉంటుంది. మాఘం, ఫాల్గుణం, చైత్రం, వైశాఖం, జ్యేష్టం లకు "మాఘాది పంచకం" అని పేరు. ఇవి శుభకార్యాలకు అనుకూల కాలం. వాన, చలి అంతగా ఉండక, వస్త్ర గృహ సమస్య ఇబ్బంది కలిగించక, ధాన్యలక్ష్మి ఆరు బయట విరివిగా మసలే కాలమిది. శాక పాకాలు సమృద్ధిగా, అనుకూలంగా ఉండే మాస పంచకానికి తొలిమాసం మాఘం. 'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘ మాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించే వారు. మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థం. ఈ మఘాధి పత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘ మాసమైంది. సంవత్సరంలో పదకొండవ మాసమైన మాఘంలో గృహ నిర్మాణాలు ఆరంభిస్తే సంపత్తి కలుగగలదని మత్స్య పురాణం స్పష్ట పరుస్తున్నది. మాఘ మాసపు ఆదివారాలు మహిమాన్వితాలు. ఈ రోజులలో సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్య, భోగ భాగ్యాలు కలుగుతాయని పద్మ పురాణా ధారం. కార్తీకంలో "దీపానికి" ఎంత ప్రాధాన్యత ఉందో, మాఘ మాసంలో "స్నానానికి" అంత ప్రాముఖ్య ఉంది. మకర లగ్నంలో సూర్య భగవానుడు ఉండే సమయాన స్నానం ఫలితం కోటి జన్మాల పుణ్య కార్యాలతో లభ్యం కానిదని చెపుతారు. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. సూర్యుడు ఉదయించే సమయంలో స్నానం చేస్తే మహాపాతకాలు నశిస్తాయని నిర్ణయ సింధులో పేర్కొన బడింది. మాఘమాసంలో ఉషఃకాల స్నానం పుణ్యప్రదం. సూర్యుడు ఉన్న మకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరు తాయి. ఆ సమయంలో సూర్య కిరణాల్లో ఉండే అతినీల లోహిత, పరారుణ కిరణాల సాంద్రతల్లో మార్పులొస్తాయి. సూర్యుడు మకర రాశిగతుడు అయినప్పటి నుండి ప్రాతఃకాల స్నానాలు తప్పక చేయాలి. మాఘ మాసంలో ఉషఃకాల సమయాన నదులలో, చెరువులలో, మడుగులలో, కొలను లలో, తుదకు బావులలో స్నానం చేస్తే ప్రయాగ స్నాన ఫలితం దక్కుతుంది. మాఘమాసంలో సూర్యుడు మకరరాశిలో ఉండే సమయంలో సూర్యోదయానికి ముందు వేడి నీటిలోనైనా ఇంట్లో స్నానం చేసిన స్నానంతోనైనా ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుందని చెబుతుంటారు. బావి నీటి స్నానం పన్నెండేళ్ల పుణ్య ఫలాన్ని, తటాక స్నానం ద్విగుణం, నదీ స్నానం చాతుర్గుణం, మహానదీ స్నానం శత గుణం, గంగా స్నానం సహస్ర గుణం, త్రివేణీ సంగమ స్నానం నదీ శత గుణ ఫలాన్ని ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయి. హిందూ సంప్రదాయం ప్రకారం మాఘ మాసములో నదీస్నానము చేసి, శ్రీమన్నారాయణుని పూజించి, శక్తికొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలితం కలుగుతుంది. మాఘమాసంలో ఏ నది నీరైననూ గంగానదితో సమానం. "గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ – నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు". గంగ, గోదావరి, కావేరి లాంటి పవిత్ర నదులను తలుచుకుని, పుణ్య స్నానం ఆచరించాలి. సూర్యుడికి అర్ఘ్యం ప్రదానం చేయాలి. అశక్తత చేత నిర్ణీత సమయ మందు స్నానం చేయ జాలని వారు పొద్దు పొడిచిన జాములోగా చేయాలి. చలికి వెరవ కయే, మంచు ఆవరించి ఉన్న నదీ జలాలలో, స్నానం శ్రేష్ఠమని పురా ణాలు ఘోషిస్తున్నాయి. స్నానానం తరం శివాలయాలకు వెళ్ళి, నువ్వు ల నూనెతో దీపాలు వెలిగిస్తే సకల దోష పరిహారం కాలదనే విశ్వాసం. మాఘమాస అరుణోదయ స్నానం, అరుణోదయ దీపారాధనం, తిల దానం, తిల భక్షణం ఉత్కృష్ట మైనవి.

# మహిళలకు స్ఫూర్తి కల్పనా చావ్లా

కల్పనాచావ్లా... భారతదేశ గర్వించ దగ్గ వ్యోమగామి. ప్రపంచ వ్యాప్తంగా ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మహిళ. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ, అంతేకాక ఇండో – అమెరికన్ మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించ లేనిది ఏదీ ఉండదని ఆమె నిరూపించారు. ఎందరో యువతులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు.

కల్పనా చావ్లా, భారత దేశంలో హర్యానా లోని కర్నాల్ అనే ఊరులో సంప్రదాయ శాఖాహార ఒక పంజాబీ కుటుంబం లో మార్చి17, 1962 లో పుట్టారు. తండ్రి బనారసీ లాల్ చావ్లా. సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమా నాల బొమ్మలుంచేవాడు. అవి కల్ప నలో స్ఫూర్తిని రగిలించాయి. కల్ప నా చావ్లా ముందుగా, కర్నాల్ లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1982లో అమెరికాకు వలస వెళ్లారు. 1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరిం గ్" లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వ విద్యాలయం నుంచి 1984 లో పొందారు. 1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్డి ని బౌల్డెర్ లో ఉన్న కోలోరాడో విశ్వ విద్యాలయం నుంచి పొందారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసు కున్నారు. భారత దేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి. టాటా యే తనకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నానని చెపుతుండేవారు. లింగ వివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహా. చిన్న నాటి నుంచే ఆకాశంలో విహరిం చాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు.

1988లో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ఏమ్స్ రిసెర్చ్ సెంటర్లో ఉద్యోగంలో చేరారు. ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటే షనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు. 1991లో ఆమెకు అమెరికా పౌరసత్వం లభించింది. తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్ష యానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. తన మొదటి స్పేస్ మిషన్‌లో భాగంగా కొలంబి యా %యూ%-87 అంతరిక్ష నౌకలో ప్రయాణించే టప్పుడు ఆమెఅప్పటి భారత ప్రధాని ఐకే గుజ్రాల్‌తో మాట్లాడారు. ఆ సమయంలో అంతరిక్షం నుంచి తీసిన హిమాల యాల ఫోటోలను గుజ్రాల్‌కు చూపించారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయ వంతంగా నిర్వహించారు. భారత మూలాలు ఉన్న కల్పన 40 ఏళ్ల వయసులో, 2003లో చని పోయారు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ ఆమె ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూమి వాతావరణం లోకి ప్రవేశిస్తు న్నప్పుడు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో కల్పనతో పాటు ఆమె తో కలిసి ప్రయాణిస్తున్న మరో ఆరుగురు సిబ్బంది కూడా మరణిం చారు. కొలంబియా అంతరిక్ష నౌక షెడ్యూల్ ల్యాండింగ్‌కు 16 నిమిషాల ముందు అమెరికాలోని టెక్సాస్ ప్రాంతంలో కూలిపోయింది. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కా రాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోం ది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అంద జేస్తుంది. కల్పన గౌరవార్థం దేశం లోని ఎన్నో విద్యాసంస్థలకు, అవార్డులకు ఆమె పేరు పెట్టారు. యువ మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు కర్ణాటక ప్రభు త్వం 2004లో కల్పనా చావ్లా అవార్డును ఏర్పాటు చేసింది.

భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగీ, పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు.

అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆక్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బుకోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు.

ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. "పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకు పోయాయి. అందుకు నాన్నే కారణం." అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావితమయిందీ కల్పన వివరించారు. ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలను కోవాలి. ఎందుకంటె ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక,... దానిలో లీనమై అనుభవిం చాలి" అని యువతులకు సందేశం ఇచ్చేవారు.

# స్మగ్లింగ్ నిరోధంలో తీరరక్షణ దళం పాత్ర కీలకం

1977 ఫిబ్రవరి 1వ తేదీ భారత తీర రక్షణ దళం ఉనికిలోకి వచ్చిన దినం. భారత తీర రక్షణ దళం... నావికాదళం, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖ (కస్టమ్స్), కేంద్ర మరియు రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పని చేస్తుంది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి... తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీరరక్షణ దళస్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగష్టు 1971 లో, భారతదేశం లోని విస్తారమైన తీర ప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణ శక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి, భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక మరియు చట్ట అమలు పనుల కోసం భారత నావికా దళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేసారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ ఆవశ్యకతను, దాని స్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై, రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31 న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా, 1974 సెప్టెంబరులో, భారత మంత్రివర్గం ఖుస్రో ఫరాముర్జ్ రుస్తొంజీ అధ్యక్షతన రుస్తొంజీ కమిటీని ఏర్పాటు చేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత మరియు చట్ట అమలులో అంతరాలను పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర మరియు రాష్ట్ర పోలీసు దళాలు, బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్ట అమలు మరియు రక్షణ సేవ యొక్క అవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31 జూలై 1975 న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్ గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరా గాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద ఉంచడానికి రుస్తొంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించు కున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలు లోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు మరియు ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదిలీ చేయబడ్డాయి. కోస్ట్ గార్డ్ చట్టంలో రక్షణ దళం విధులు అధికారికంగా నిర్వచించ బడ్డాయి, దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978 న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి. ఎ. కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీ దేశాయ్ గార్డ్ ఆఫ్ ఆనర్ ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయటానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు, కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈ ప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేర లేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978 న భారత పార్లమెంట్ యొక్క కోస్ట్ గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించ బడింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రత్యేక సముద్ర నేవీ చట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ. రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది, సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐ.సి.జి) ప్రపంచం లోని ఇతర కోస్ట్ గార్డ్లతో కలిసి సమన్వయంతో పని చేస్తుంది. మే 2005 లో, పాకిస్తాన్ మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీ (పిఎంఎస్ఎ) తో సంబంధాలు ఏర్పరచు కోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006 లో, ఇండియన్ కోస్ట్ గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబై దాడుల తరువాత, భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర మరియు రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమ ద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక మరియు అంతర్జాతీయ జలాల్లో చట్ట అమలు, తదితర కార్యమాలను నిర్వహిస్తుంది.

# సాహితీ వట వృక్షం జువ్వాడి

ఆయన ఒక సాహితీ వట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత. దివంగత ప్రధాని పీ.వి. నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్త నే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు. జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి. నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.

# నీళ్ల మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం

**జలాలపై రాజకీయం చేయడం మానేసి ప్రభుత్వం వాస్తవాలు చెప్పాలి**

**మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడింది**

**కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలి**

**సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్ లా పనిచేస్తున్నారు**

**నీళ్లు - నిజాలు రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** నీళ్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విరుచుకుపడ్డారు. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేసీఆర్ పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేయడమే కాకుండా రైతులకు నీళ్లు ఇవ్వకుండా పొలాలను ఎండబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బురదరాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందని అన్నారు. తెలంగాణ జలవనరులు, ప్రాజెక్టలపై “నీళ్లు – నిజాలు” అనే అంశంపై తెలంగాణ జాగృతి సంస్థ శుక్రవాం నాడు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మేధావులు, విశ్రాంత ఇంజనీర్లు పాల్గొన్నారు. అనంతరం పలు తీర్మానాలు ఆమోదించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలని సూచించారు. “వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారు.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోంది. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలి. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్ లా పనిచేస్తున్నారు. కేసీఆర్ శతృవు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శతృవులని ఆయన గమనించాలి.” అని వ్యాఖ్యానించారు. ఆంధ్ర కేడర్ లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్ ను ఇరిగేషన్ సలహాదారు పదవి నుంచి తొలగించాలని, కృష్ణ ట్రైబ్యునల్ లో రాష్ట్రం తరఫున బలంగా వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని, ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలతమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమని తెలిపారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని, కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తున్నదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని, కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని, కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని వివరించారు. మొత్తం కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా బిఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను పూర్తి చేశామని పేర్కొన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకొని 15 లక్షల ఎకరాలకు నీళ్లించుకోవడం జరిగిందని, కేవలం చెరువులను బాగు చేసుకోవడం వల్ల 9.6 టీఎంసీల నీటిని ఒడిసి పట్టుకున్నామని అన్నారు. అందుకు సాక్ష్యం తెలంగాణ ఏర్పడే సమయానికి 68 లక్షల టన్నుల వరి పండితే... 2022-23 నాటికి కోటి 68 లక్షల టన్నుల ధాన్యం పండిందని, వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానానికి ఎదిగిందని స్పష్టం చేశారు. ఇన్ని చేసినా పదేళ్లలో ఏమి జరగలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ పార్టీలు పరిపాలించి ప్రాజెక్టుల్లో పల్లేర్లు మొలిపించాయని, కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం పైరవీలు చేసుకున్నారు తప్ప ప్రాజెక్టుల కోసం కొట్లాడలేదని మండిపడ్డారు. గట్టిగా జై తెలంగాణ అంటే... వెంటనే ఫేక్ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసేవారని గుర్తు చేశారు. “వైఎస్ఆర్ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ద్వారా రాయలసీమ ప్రాంతానికి మన జలాలను తరలించారు. అదే ఒరవడిని జగన్, చంద్రబాబు కొనసాగించారు. అందులో భాగంగానే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టులను చేపడుతున్నాయి. ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారు. కృష్ణా జలాల దోపిడీని ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ఎస్, జగన్ కొనసాగించారు. ఇప్పుడు గోదావరి నదిపై కూడా ఆంధ్రా నాయకుల కన్ను పడింది. రాష్ట్రంలో తెలంగాణ సోయితో పరిపాలనం జరగడం లేదు.” అని వ్యాఖ్యానించారు. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ధ్వజమెత్తారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని, కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఎండగట్టారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారని, నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారని ఉదాహరించారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని చెప్పారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ వీ ప్రకాశ్, సాగునీటి శాఖ మాజీ ఓఎస్డీ, విశ్రాంత ఇంజనీర్ శ్రీధర్ రావు దేశ్ పాండే, బీఆర్ఎస్ నాయకుడు పల్లె రవి కుమార్ గౌడ్, రిటైర్డ్ సీఈ ఖగేందర్, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం మాజీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, తెలంగాణ ఇంజనీర్స్ జేఏసీ కార్యదర్శి వెంకటేశం, అంతర్ రాష్ట్ర వ్యవహారాల మాజీ ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, ఫ్లోరోసిస్ విమోచన సమితి నాయకులు కంచుకట్ల శ్రీనివాస్, తెలంగాణ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు కామెర నవీన్ కుమార్, బీసీ సంఘం నాయకుడు బొళ్ల శివశంకర్ , ఏల్చల దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

ఆమోదించిన తీర్మానాలు:

మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరించాలి..

కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ -1 పూర్తి స్థాయిలో వినియోగం లోకి తేవాలి

ఇరిగేషన్ అడ్వైజర్ పోస్ట్ నుంచి ఆదిత్యనాథ్ దాస్ ను తొలగించాలి

ఏపీ అక్రమంగా నిర్మిస్తోన్న పోలవరం – బనకచర్ల (గోదావరి – కృష్ణా – పెన్నా లింక్) ప్రాజెక్టు పై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాయాలి.

కృష్ణా ట్రిబ్యునల్ లో తెలంగాణ కు బేసిన్, క్యాచ్ మెంట్, కమాండ్ ఏరియా, డ్రాట్ ప్రోన్ ఏరియా ప్రాతిపదికన 575 టీఎంసీల నికర జలాలు సాధించేలా సమర్థ వాదనలు వినిపించాలి.. ట్రిబ్యునల్ పై అల్ పార్టీ మీటింగ్ నిర్వహించాలి.

పోలవరం నుంచి కృష్ణా డెల్టాకు మళ్లించే గోదావరి జలాలకు బదులుగా నాగార్జున సాగర్ కు ఎగువన 80 టీఎంసీల కృష్ణా నికర జలాల వినియోగానికి బచావత్ ట్రిబ్యునల్ పరమైన రక్షణలు ఉన్నాయి.. ఇందులో తెలంగాణ కు 45 టీఎంసీలు దక్కుతాయి. ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీలను మళ్లించాలని ఏపీ కొత్త ప్రాజెక్టు చేపట్టింది కాబట్టి మిగిలిన 120 టీఎంసీల్లోనూ తెలంగాణ కు 80 టీఎంసీల నికర జలాలు కేటాయించేలా .. మొత్తం 125 టీఎంసీల సాధనకు బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలి.

గోదావరి – మూసీ ప్రాజెక్టును మల్లన్న సాగర్ నుంచి కాకుండా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే కొండపోచమ్మ సాగర్ నుంచి చేపట్టాలి.

ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి ఏటా రూ.20 వేల కోట్లకు తగ్గకుండా బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలి.

నాగార్జున సాగర్ ప్రాజెక్టును పూర్తిగా తెలంగాణ ప్రభుత్వ అధీనంలోకి తేవాలి

జూరాల ప్రాజెక్టు కు వచ్చే వరదను సమర్థవంతంగా వినిగించుకునేలా మరో ఎత్తిపోతల పథకం చేపట్టాలి.

వార్ధ బ్యారేజీ పనులు సత్వరమే చేపట్టి మంచిర్యాల, అసిఫాబాద్ జిల్లాలకు 2 లక్షల ఎకరాలకు నీలివ్వాలి.

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా ఆపేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలి

పాలమూరు – రంగారెడ్డి, డిండి ఎత్తిపోతలు, ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేసి వాటికి నికర జలాలు సాధించేందుకు ట్రిబ్యునల్ దగ్గర సమర్థవంతమైన వాదనలు వినిపించాలి.

సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్టుతో పాటు సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.

కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలి.

# అమెరికాలో అక్రమ వలసదారులకు ఇక నరకమే.

న్యూఢిల్లీ, జనవరి 31, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. అధికారం చేపట్టిన మరుసి రోజు నుంచే అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే 7,300 మందిని వెనక్కి పంపించారు. అక్రమ వలసదారులను గ్రహాంతర వాసులతో పోస్తున్నారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇక అక్రమ వలసదారులు నరకం చూడనున్నారు.అమెరికాలోని అక్రమ వసదారులను గుర్తించి వారం రోజులుగా స్వదేశాలకు పంపిస్తున్న అధ్యక్షుడు ట్రంప్.. ఇప్పుడ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ వసలదారులను వెనక్కు పంపించే ప్రసిక్తి లేదని స్పష్టం చేశారు. అక్రమ వలసదారులను ఫెడరల్ అధికారులు అదుపులోకి తీసుకుని తరలించేందుకు అవసరమైన లేకెన్ రిలే చట్టానికి అక్కడి చట్ట సభలు ఆమోదించాయి. ఆ ఫైల్‌పై ట్రంప్ తలి సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా పౌరులకు ముప్పు కలిగించే క్రిమిల్స్‌ను విడిచిపెట్టమని స్పష్టం చేశారు. కొందరిని దేవం నుంచి పంపిస్తాం. అయితే కొందరు అత్యంత క్రూరులు ఉన్నారు. వారిని స్వదేశానికి పంపించే ప్రసక్తి లేదు. వాళ్లను నరకంలాంటి గ్వాంటనామో జైలుకు తరలిస్తాం. సుమారు 30 వేల మంది కోసం అక్కడ బెడ్లు సిద్ధం చేయించే ఆదేశాలు త్వరలో జారీ చేస్తామని స్పష్టం చేశారు.క్యూబాలోని గ్వాంటనామో బేలో ఈ జైలు ఉంది. నావల్ స్టేషన్ గ్వాంటనామో బే పరిధిలో ఉంది. అమెరికా మిలటరీ ప్రిజన్. భూమ్మీద నరకంగా ఈ జైలును అభివర్ణిస్తారు. ఉగ్రవాదుల బంధీఖానాగా దీనికి పేరుంది. సెప్టెంబర్ 11 దాడుల తర్వాత 2012లో అప్పటి అధ్యక్షుడు బుష్ ఈ జైలును ప్రారంభించారు. 9/11 దాడుల్లో పాల్గొన్నవాళ్లను అమెరికా ఇక్కడే నిర్బంధించింది. ఇక్కడి ఖైదీలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తుంటారు. 2025, జనవరి నాటికి ఈ జైలులో 48 దేశాలకు చెందిన 780 మందిని బందీలుగా ఉంచారు. అయితే 756 మందిని వెనక్కి పంపించారు. కస్టడీలో 9 మంది చనిపోయారు. ఇంకా కేవలం 15 మంది మాత్రమే ప్రస్తుతం ఇక్కడ ఉన్నారు.ఈ జైలును 2002 నుంచి దశలవారీగా నిర్మించబడిన గ్వాంటనామో బే నిర్బంధ శిబిరం (తరచుగా గిట్మో అని పిలుస్తారు, ఇది నావికా స్థావరానికి కూడా ఒక పేరు) ముస్లిం మిలిటెంట్లను ఉంచడానికి ఉపయోగించబడింది. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ మరియు ఇతర ప్రాంతాలలో అమెరికా దళాలకు పట్టుబడిన తీవ్రవాదులను ఇందులోనే ఉంచారు. ఆఫ్ఘనిస్తాన్ (1996?2001)ను పాలించిన ఇస్లామిక్ ఛాందసవాద వర్గమైన తాలిబాన్ కోసం పోరాడేవారు, అల్? ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్, అతని అనుచరులు. చివరికి అనేక దేశాలకు చెందిన వందలాది మంది ఖైదీలు ఎటువంటి అభియోగాలు లేకుండా, వారి నిర్బంధాలను సవాలు చేసే చట్టపరమైన మార్గాలు లేకుండా శిబిరంలో ఉంచబడ్డారు.

## జంగారెడ్డిగూడెంలో పిచ్చి కుక్క స్వైరవిహారం

ఏలూరు జంగారెడ్డిగూడెంలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. స్థానిక సివిఎన్ఆర్ మాల్ వద్ద 8 మందిపై పిచ్చి కుక్క దాడి చేసింది. ఒక మహిళ ముఖంపై ,మరో వ్యక్తి చెవి కన్నుపై పిచ్చికుక్క కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆ ఇద్దరిని వైద్యులు ఏలూరు ఆసుపత్రికి రిఫర్ చేసారు. పిచ్చికుక్క బాధిత కుటుంబీకులు అందోళనలో వున్నారు.

# మారుతున్న సామాజిక లెక్కలు

కర్నూలు, జనవరి 31,గత ఎన్నికల్లో వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే వచ్చాయి. అంటే జగన్ పార్టీపై జనంలో ఎంత అసంతృప్తి ఉందో ఇట్టే అర్థమవుతుంది. జగన్ పార్టీ ఓటమికి అనేక కారణాలున్నప్పటికీ గత ఎన్నికల్లో చివరకు జగన్ సొంత సామాజికవర్గమైన రెడ్డి సామాజికవర్గం కూడా దూరమయింది. దీనికి అనేక కారణాలున్నాయి. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నా ఎస్సీలు.. నా బీసీలు.. నా ఎస్టీలు.. నా మైనారిటీలు అంటూ నినాదం ఎత్తుకుని తనను అందలం ఎక్కించిన సొంత సామాజికవర్గాన్ని విస్మరించారన్న విమర్శలు అప్పట్లో బలంగా వినిపించాయి. కాంట్రాక్టులు, పదవుల పంపకాల్లోనూ వారిని పక్కన పెట్టడంతో ద్వితీయ శ్రేణి నేతలందరూ జగన్ కు గత ఎన్నికల్లో దూరమయ్యారు.గ్రామాల్లో బలంగా ఉన్న ఒక సామాజికవర్గం దూరమవ్వడానికి జగన్ చేజేతులా చేసుకున్నదేనని అందరూ అంగీకరించే విషయమే. మనోడయినా.. మనకు ఉపయోగపడనప్పుడు ఎందుకంటూ అనేక మంది బహిరంగంగానే వ్యాఖ్యానించారు. పనిచేసేది..కష్టపడేది.. జేబుల చిలుం వదిలించుకునేది తామయితే అధికారంలోకి రాగానే తమను దూరం పెట్టి తమను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేశారని కూడా విమర్శలు రెడ్డి సామాజికవర్గం నుంచి బలంగా వినిపించాయి. ఎంతలా అంటే కనీసం కాంట్రాక్టు బిల్లులు కూడా తమకు చెల్లించకుండా ముప్పుతిప్పలు పెట్టారని, చంద్రబాబు సర్కార్ లోనే తమకు న్యాయం జరిగిందని కొందరు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడే అనేక మంది ఆ సామాజికవర్గం నేతలు దూరమయ్యారు.పోలింగ్ బూత్ లవద్ద పట్టించుకోలేదు. ప్రచారంలో పెద్దగా పాల్గొనలేదు. జనాన్ని పోగేసుకోవడానికి గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎంతో ఖర్చు చేయాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో జగన్ కు పట్టున్న రాయలసీమ జిల్లాల్లోనూ వైసీపీని సింగిల్ డిజిట్ కే పరిమితం చేశారంటే అది రెడ్లు కొట్టిన దెబ్బేనని జగన్ కూడా అంగీకరిస్తున్నారు. రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఏ నేత పనిచేయకపోవడం వల్లనే కడప జిల్లాలో కూడా మూడు సీట్లు మాత్రమే దక్కాయన్నది కాదనలేని వాస్తవం. కడప, కర్నులూ, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో రాజకీయాలను రెడ్డి సామాజికవర్గం శాసిస్తుంది. అటువంటి చోటనే గత ఎన్నికల్లో పట్టుతప్పడం జగన్ పై ఆ సామాజికవర్గం ఆగ్రహమే కారణమని చెప్పకతప్పదు.అయితే తాజాగా జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూసి జగన్ పై ఒకింత సాఫ్ట్ కార్నర్ మళ్లీ మొదలయింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొడుకును ఇన్ని కష్టాలు పెడుతున్నారంటూ కొందరు తిరిగి యాక్టివ్ అవుతున్నారన్న వార్తలు వస్తున్నాయి. జగన్ ను అధికారంలోకి తేలేకపోతే తాము ఇక జీవితంలో రాలేమన్న భావన రెడ్లలో బాగా పెరిగిపోయింది. అందుకే ఇప్పుడు తిరిగి పార్టీ జెండాలను పట్టుకునేందుకు సిద్ధమయ్యారంటున్నారు. కష్ట సమయంలో అండగా ఉండేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు కొంత ఊరట కలిగిస్తున్నప్పటికీ జగన్ వైఖరిలో ఈసారైనా మార్పు వస్తుందా? రాదా? అన్న భయం మాత్రం వారిలో అక్కడక్కడా కనిపిస్తుందంటున్నారు. వరసగా పార్టీ నేతలను వీడిపోయేలా చేయడంలో ప్రత్యర్థులు సక్సెస్ కావచ్చు కాని గ్రౌండ్ లో గ్రిప్ తిరిగి పెంచుకుంటామన్న ధీమా వైసీపీ నేతల్లో కనిపిస్తుంది.

## పంచ గ్రామాలకు శాశ్వత పరిష్కారం

విశాఖపట్టణం, జనవరి 31 ఎంతో కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న సింహాచలం పంచ గ్రామాల సమస్యకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పంచగ్రామాల్లో సింహాచలం భూముల్లో ఉన్న 12,149 ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం అమోదం తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా దాదాపు రూ.5,300 కోట్ల విలువ చేసే 610 ఎకరాల ప్రభుత్వ భూమిని సింహాచల దేవస్థానానికి ఇచ్చేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసినట్టు రెవిన్యూ మంత్రి తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సింహచల దేవ స్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమస్యకు సంబందించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.పై పలువురు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం కోర్టులో ఉన్న ఆ కేసులను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు చేపడుతుందని మంత్రి వివరించారు.2014-19 మధ్య కాలంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడుఅక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు జి.ఓ.నెం. 338, 296 లను జారీ చేశామని ఈ జీవోల కింద విశాఖలో 70 వేల మంది క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు మంత్రి వివరించారు. జి.ఓల ప్రకారం రెండేళ్ల కాల వ్యవధిలో ఆ భూములపై లబ్దిదారులకు అన్ని హక్కులు దక్కేలా కన్వేయన్సు డీడ్ కూడా ఇవ్వాలని నిర్ణయించారు.గత ప్రభుత్వం ఆ జి.ఓలను పట్టించుకోకుండా లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా స్పందించ లేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక శాసన సభ్యులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు.జి.ఓ.ను 2017లో జారీ చేసిన నేపథ్యంలో అప్పటి నుండే ఈ భూములను క్రమబద్ధీకరించాలని, అప్పటి నుండి రెండేళ్ల కాలవ్యవధి పూర్తి అయిన వాటికి కన్వేయన్సు డీడ్లును కూడా జారీచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదే విధంగా రైతులు సాగు చేసుకునే భూములు, కొన్ని కాళీ స్థలాలకు సంబందించి కోర్టులో పలు కేసులు ఉన్నందున, వాటిని కూడా పరిష్కరించరించేందుకు దశల వారీగా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో అదనపు భూములు ఏవైనా ఆక్రమణకు గురైనా, వాటిని పి.ఓ.టి. చట్టం ప్రకారం పదేళ్ల కాల వ్యవధిలో అలియనేట్ చేయాల్సి ఉందని, అయితే అటు వంటి భూములకు కూడా రెండేళ్ల కాలవ్యవధిలోనే కన్వేయన్సు డీడ్లును ఇచ్చేందుకు ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.గాజువాక ఇనాం భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి తమ ప్రభుత్వం 2018లో జి.ఓ.నెం.301 ను జారీచేయగా ఆ జి.ఓ. ప్రకారం దాదాపు 7 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రక్రియ కూడా పూర్తి కాకుండా అపరిష్కృతంగా ఉన్నందున, తిరిగి ఆ జి.ఓ.ను కూడా సవరించి నూతన మార్గదర్శకాలతో నూతన జి.ఓ.ను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సింహాచలం దేవస్థానం భూమి సుమారు 420 ఎకరాలు ఆక్రమణకు గురై వాటిలో దాదాపు 12,149 ఇళ్లను నిర్మించుకున్నారని పల్లా శ్రీనివాసరావు చెప్పారు. ఆ ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు గతంలో తమ ప్రభుత్వం జి.ఓ.నెం.229 నూ జారీ చేస్తూ 420 ఎకరాల ప్రభుత్వ భూమిని మరో చోట ఇచ్చేందుకు, క్రమబద్ధీకరణ క్రింద వచ్చే ఫీజును కూడా దేవస్థానానికి ఇచ్చేందుకు నిర్ణయించారని చెప్పారు.ఆక్రమణకు గురైన దేవస్థానం భూమి విలువకు తగిన భూమిని ఇవ్వాలని కోరుతూ కొంత మంది కోర్టుకు వెళ్లారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు (సమాన రిజిస్ట్రేషన్ విలువతో) సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీని రిజిస్ట్రేషన్ విలువ దాదాపు రూ.5,300 కోట్ల వరకూ ఉందన్నారు. పెదగంట్యాడ, గాజువాక, గొల్లలపాలెం తదితర ప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాల భూమి ఇస్తున్నామన్నారు.దేవస్థానానికి అవసరమైన చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నామన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కోర్టులో కౌంటరు ఫైల్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు మూడు మాసాల్లో ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గం దొరుకుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేందుకు కూడా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ భూముల క్రమ బద్ధీకరణకు సంబందించి 2015-16 సంవత్సరంలో జి.ఓ. నెం. 301 ను జారీ చేయడం జరిగిందని, దాని కట్ ఆఫ్ తేదీ 2017 తో ముగిసిందన్నారు. అయితే ఆ కట్ ఆఫ్ తేదీని 31.12.2023 వరకూ పొడిగస్తూ నూతన జి.ఓ. ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇందు వల్ల మరో ఆరు వేల మందికి లబ్ది చేకూరే అవకాశం ఉందన్నారు.

# మేడ్చల్ ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం.

మేడ్చల్ ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని కారు ఢీకొన్న ఘటనలో ఒకరి మృతి చెందారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కారు దుండిగల్ వైపు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న సంగమేశ్వర్ (25) ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నారు.

# ముదురుతున్న వాకింగ్ వివాదం

విజయవాడ, జనవరి 31 విజయవాడలో లయోలా గ్రౌండ్స్‌లో వాకింగ్ వివాదం ముదురుతోంది. నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి. సున్నితమైన ఈ వ్యవహారంలో ప్రభుత్వం నెలల తరబడి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఈ కాలేజీ దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. 1950వ దశకంలో మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అవతరించే సమయంలో లయోలా కాలేజీకి అంకురార్పణ జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటైన ఈ విద్య సంస్థ ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. క్యాథలిక్ మైనార్టీ విద్యా సంస్థగా.. జెస్యూట్ మిషనరీల ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న లయోలా అనుబంధ సంస్థల్లో ఆంధ్రా లయోలా కాలేజీ ఒకటి. ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా 391 పాఠశాలలు, 62 కాలేజీలు, 4 యూనివర్శిటీలు ఉన్నాయి. దేశంలో నాలుగు లక్షల మంది విద్యార్థులు లయోలా విద్యా సంస్థల్లో చదువుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం మద్రాసు వెళ్లాల్సిన రోజుల్లో విజయవాడ కేంద్రంగా తెలుగు ప్రజల కోసం ఈ కాలేజీని ఏర్పాటు చేశారు. అప్పట్లో విద్య ప్రాధాన్యతను గుర్తించిన విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు, భూస్వాములు ఈ సంస్థకు భూములను సేకరించడానికి సహకరించారు. కాలేజీ నిర్మాణానికి దేశవిదేశాల నుంచి ఎంతోమంది దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విద్యా వ్యాప్తిలో లయోలా కాలేజీ గణనీయమైన గుర్తింపు ఉంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కాలేజీలో చదువుకున్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ కాలేజీల హవా మొదలు కాక ముందు లయోలాలో అడ్మిషన్ పొందడాన్ని గౌరవంగా భావించేవారు. దీనికి తీవ్రమైన పోటీ ఉండేది. ఒకప్పుడు విజయవాడ నగరానికి దూరంగా ఉన్న లయోలా కాలేజీ పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుతం విజయవాడ నగరం మధ్యలోకి చేరింది. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, సాంస్కృతిక కేంద్రాలు ఉన్నాయి. అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం కూడా ఉంది. కాలేజీ ఆవరణలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టళ్లు ఉన్నాయి. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కూడా హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థినుల భద్రతా కోణంలో కూడా లయోలా వాకర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తోంది. నగరం నడి బొడ్డున ఉన్న కాలేజీకి చెందిన విలువైన స్థలాలను కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు చాన్నాళ్ళుగా ఉన్నాయి. ఇప్పటికే కాలేజీ స్థలాన్ని లీజుకు తీసుకున్న సంస్థలు వాటిని ఖాళీ చేయకుండా వివాదాలు సృష్టించడంతో? కాలేజీ ప్రాంగణంలో ప్రైవేట్ కార్యక్రమాలను కట్టడి చేయడం మొదలైనట్టు లయోలా యాజమాన్యం చెబుతోంది. లయోలా కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు కొన్నేళ్లుగా కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్నారు. మొదట్లో పదుల సంఖ్యలో ఉన్న వాకర్లు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నారు. కోవిడ్ 19 ప్రబలిన తర్వాత కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేయడంపై కాలేజీ యాజమాన్యం ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో కాలేజీలో వాకింగ్‌కు అనుమతించాలంటూ వాకర్ల సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళనలు చేస్తున్నారు. కాలేజీలోకి తమను అనుమతించాలని వాకర్ అసోసియేషన్లు కొన్ని నెలలుగా కాలేజీ ఎదుట నిరసనలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో కాలేజీ గేట్లను ధ్వంసం చేయడం, బలవంతంగా ప్రవేశించడం, కాలేజీ ఎదుట నిరసనలకు దిగడ వంటి చర్యలకు పాల్పడ్డారని కాలేజీ యాజమాన్యం చెబుతోంది. వాకింగ్‌కు అనుమతించకపోవడంతో వాకర్ అసోసియేషన్లు? పోలీసులకు, ప్రభుత్వ శాఖలకు, స్థానిక రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేయడంతో కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతించాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనట్టు లయోలా చెబుతోంది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం కళాశాల ప్రాంగణంలోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో వివాదం మొదలైంది. క్రమంగా ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. ఆంధ్రా లయోలా గ్రౌండ్స్‌లోకి వాకర్లను అనుమతించాల్సిందేనని విజయవాడ పోలీస్ ఉన్నతాధికారులతో పాటు , స్థానిక రాజకీయ నాయకుల నుంచి ఒత్తిళ్లు ఎదురైనా సంస్థ వెనక్కి తగ్గలేదు. విద్యాబోధన, సాంకేతిక పరిశోధనలు, సామాజిక సేవకు మాత్రమే కాలేజీ కట్టుబడి ఉంటుందని, కాలేజీ నిర్వహణలో ప్రైవేట్ వ్యక్తుల జోక్యాన్ని కాలేజీలో అనుమతించేది లేదని స్పష్టం చేయడంతో వివాదం ముదిరింది. వాకర్ అసోసియేషన్లు రాజకీయ అనుబంధ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కాలేజీ వాదనగా ఉంది. కాలేజీలో నడిచే వారి సంఖ్య పెరగడంతో పాటు తమకు సంబంధం లేకుండా కాలేజీ పేరుతో వాకర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని, వారే సభ్యత్వ రుసుములు వసూలు చేయడం, ఉప సంఘాల ఏర్పాటు, వ్యవస్థీకృత కార్యక్రమాలు నిర్వహించడం, కాలేజీ ప్రాంగణాన్ని పబ్లిక్ పార్క్‌గా మార్చేయడం, రాజకీయ కార్యక్రమాలకు వేదికగా మార్చడంతో సంస్థ ఆశయాలు, లక్ష్యాలకు ప్రతిబంధకంగా మారిందని కాలేజీ చెబుతోంది. ఇటీవల కాలేజీలో నడక కోసం కొందరు సామాజిక బల ప్రయోగానికి పాల్పడటం, రాజకీయ బలంతో బెదిరింపులకు దిగారని కాలేజీ చెబుతోంది. భద్రతా కారణాలతో ఉన్నత హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారులను మాత్రమే ప్రస్తుతం కాలేజీలో వాకింగ్‌కు అనుమతించినట్టు చెబుతున్నారు. 2024 జూన్ నుంచి స్థానిక రాజకీయ నాయకులు, ఇతర వాకర్లు కాలేజీలోకి వాకింగ్‌కు అనుమతించాలని సిఫార్సు చేయడం మొదలైందని లయోలా ఆరోపిస్తోంది. వాకింగ్‌కు అనుమతించక పోవడంతో పోలీసుల సహకారంతో కాలేజీ ఆస్తులకు నష్టం కలిగిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని, కాలేజీ సీసీ కెమెరాలు తొలగించి దౌర్జన్యం చేశారని, జిల్లా యంత్రాంగం, పోలీసులు వాకర్లతో కలిసి కాలేజీపై ఒత్తిడి చేశాయని చెబుతోంది. ఇప్పటికే లీజుకు ఇచ్చిన లయోలా ఆస్తులపై వివాదాలు తలెత్తడంతో, వాకర్ల డిమాండ్ల వెనుక దురుద్దేశాలను గుర్తించి అనుమతించడం లేదని ఆ సంస్థ చెబుతోంది. కాలేజీలోకి బలవంతంగా ప్రవేశిస్తున్న వారిపై ప్రభుత్వ యంత్రాంగాలకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలేజీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు లయోలా సంస్థలకు భూములను విరాళంగా ఇవ్వలేదని, 1952-53లో లయోలా కాలేజీ సొసైటీ కృష్ణా-గుంటూరు జిల్లాల పేరిట కొనుగోలు చేసి వాటిని రిజిస్ట్రేషన్ చేసినట్టు పేర్కొన్నారు. కాలేజీకి భూముల కొనుగోలుకు సహకరించిన దాతల కుటుంబాలతో తమకు సత్సంబంధాలు ఉన్నాయని, కళాశాల భవనాలను దేశవిదేశాల్లో ఉన్న దాతల సాయంతో నిర్మించినట్టు చెబుతున్నారు. కేవలం వ్యక్తిగత కారణాలతోనే వివాదాన్ని పెద్దది చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వాకర్లను అనుమతించక పోవడం వెనుక పార్టీల ప్రమేయం ఉందనే ఆరోపణల్ని కాలేజీ తోసిపుచ్చింది. ఏ రాజకీయ పార్టీతో తమకు సంబంధం లేదని వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎయిడెడ్ కాలేజీలపై తీసుకున్న నిర్ణయాలను న్యాయస్థానంలో సవాలు చేసినట్టు పేర్కొన్నారు. అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, పరిపాలనా వ్యవహారాల్లో మైనార్టీ విద్యా సంస్థల హక్కుల్ని కాపాడాలని కోర్టుల్లో సవాలు చేసినట్టు చెబుతున్నారు. వాకర్ల నుంచి తాము ఎలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయలేదని లయోలా స్పష్టం చేసింది. వాకర్లు నిర్వహించే కార్యక్రమాలు, ఉప సంఘాలు ఏర్పాటు, కుల సమావేశాలు, పార్టీల వారీగా విభజన తీసుకురావడం సంస్థ ఆశయాలకు భంగం కలిగించేదిగా ఉండటంతోనే వాకర్లను అనుమతించడం లేదని చెబుతున్నారు. ప్రస్తుత వివాదానికి బయటకు కనిపించని కారణాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. లయోలా కాలేజీ విడుదల చేసిన వీడియోతో ఆ కాలేజీ పూర్వ విద్యార్థుల నుంచి మద్దతు లభిస్తోంది. వాకింగ్ సదుపాయాల కోసం ప్రభుత్వాలను డిమాండ్ చేయకుండా వేల మంది విద్యార్థులు చదువుకునే కాలేజీ ఎదుట నిరసనలు, దౌర్జన్యాలకు పాల్పడటాన్ని ప్రశ్నిస్తున్నారు. సున్నితమైన ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పూర్వ విద్యార్థులు కోరుతున్నారు. లయోలా విద్యా సంస్థల విషయంలో జరుగుతున్న పరిణామాలు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# ఈ సారైనా సామాన్యుడికి పెద్ద పీట వేస్తారా

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయింది. హల్వా వండే కార్యక్రమం కూడా పూర్తి కావడంతో.. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ గురించే సర్వత్రా ఆసక్తి నెలకొంది. బడ్జెట్ విషయంలో చాలావరకు మనకు తెలియని పదాలే ఉంటాయి. అయితే ఇందులో బ్లాక్ బడ్జెట్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది.. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేయగలదు.. 1971 లో భారత్- పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగినప్పుడు.. దేశ ఆర్థిక రంగం తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ సమయంలో దేశ ఖజానా తీవ్రంగా ప్రభావితమైంది. అదే సమయంలో కరువు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. వ్యవసాయ ఉత్పత్తులు కూడా క్షీణించాయి. పంటల కొరత తీవ్రంగా ఉండడంతో ఆహార ధాన్యాలు ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఫలితంగా దేశాన్ని కరువు, ఆకలి ఇబ్బంది పెట్టాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చాయి. నాటి ఆర్థిక శాఖ మంత్రి యశ్వంతరావు బి. చవాన్ 1973-74 కాలంలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నాటి బడ్జెట్లో 550 కోట్ల ఆర్థిక లోటు గురించి ఆయన ప్రకటించారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితి మరింత అనిశ్చితంగా ఉందని నాడు అందరికీ అర్థమయిపోయింది. 550 కోట్ల లోటు బడ్జెట్ అంటే ఆ రోజుల్లో చాలా పెద్దదని ఇప్పటి ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. నాడు బడ్జెట్ ప్రవేశ పెట్టుకుంటూ చవాన్ కీలక వ్యాఖ్యలు చేశారు..” కరువు, ప్రకృతి వైపరీత్యం, యుద్ధం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. కరువు కారణంగా దేశంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి తగ్గిపోయింది. తద్వారా బడ్జెట్ లోటు పెరిగింది. కరువు, ద్రవ్యలోటు వల్ల దేశ ఆర్థిక విధానాలు ఎదుర్కొన్నాయి. ఈ బడ్జెట్లో అందువల్లే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది.. బొగ్గు గనులు, బీమా కంపెనీలు, ఇండియన్ కాపర్ కార్పొరేషన్ వంటి కీలక రంగాలను జాతీయీకరణ పరిధిలోకి తీసుకొస్తున్నాం. దీనికోసం 56 కోట్లు కేటాయిస్తున్నామని” చవాన్ వెల్లడించారు.. నాడు బొగ్గు గనులను జాతీయం చేయడం వల్ల దేశంలో కిందన రంగం అభివృద్ధి చెందింది.. ఆ నిర్ణయం దేశ ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపించాయి.. నాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ఈ బడ్జెట్ ను బ్లాక్ బడ్జెట్ గా పేర్కొన్నారు. నాడు తీసుకున్న నిర్ణయాలు, ప్రణాళికలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపించాయి. అనిశ్చితి నుంచి.. పెట్టుబడులను కోల్పోయే భయం నుంచి.. వృద్ధి తగ్గడం నుంచి ఉపశమనం కల్పించాయి. ఆ తర్వాత ప్రభుత్వం ఖర్చులను పూర్తిగా తగ్గించుకు. ఆర్థిక క్రమశిక్షణను పాటించింది. ఫలితంగా దేశంలో తాత్కాలిక పేదరికాన్ని తగ్గించడానికి నాటి బడ్జెట్ ఒక సంజీవని లాగా పని చేసింది. ఇక 2025లో బడ్జెట్ గురించి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్థిక విధానాలు, ప్రణాళికలపై ప్రభుత్వం మరింత లోతుగా వెళుతున్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు.. బడ్జెట్ కోసం ఇప్పటికే వివిధ రంగాల నుంచి, పరిశ్రమల అధిపతుల నుంచి ప్రభుత్వం ప్రతిపాదనలను స్వీకరించింది.. అయితే ఈసారి బడ్జెట్లో పన్ను మినహాయింపు, చైనా నుంచి వచ్చే వస్తువులపై విధించే సుంకాలే ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలుస్తోంది. 2020 నాటి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. దీంతో పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్‌లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. అయితే 2021, 2022 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. ఇక 2024 బడ్జెట్‌లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ది చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచారు. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు. అయితే 2025లోఇంకా సరళతరమైన పన్నువిధానాన్ని తీసుకొస్తారన్న అంచనాతో పాటు గంపెడాశతో ఉన్నారు ఉద్యోగులు. మామూలుగా వేతన జీవుల వెతలు తీరాలంటే.. ప్రస్తుత స్లాబ్ విధానంలో కొన్ని మార్పులు చేయాలని కోరుతున్నారు. రూ. 10లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ లేకుండా.. రూ. 10లక్షలకు పైన ఉన్నవారికి మాత్రమే టాక్స్ విధించాలని కోరుతున్నారు. అంటే రూ. 10లక్షలకు పైగా ఆదాయం ఉన్నవారికి 10శాతం రూ. 20లక్షలకు పైగా ఉన్నవారికి 20శాతం.. రూ. 30లక్షలకు పైగా ఉన్నవారికి 30శాతం టాక్స్ విధానం ప్రవేశపెడితే అన్ని వర్గాలకు లాభదాయకమని ప్రజల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్. ఐటీ ఫైల్ చేసినవాళ్ల లెక్కలు చూస్తే.. 2014లో 3కోట్ల 65లక్షలమంది ఐటీ ఫైల్ చేయగా.. అది 2024కు రెట్టింపు అయింది. గతేడాది 7కోట్ల 53లక్షలమంది ఐటీ రిటర్న్స్ ఫైల్ చేశారు. ఐటీ ఫైల్ చేసిన వాళ్లు డబుల్ అయితే.. ప్రభుత్వానికి టాక్స్ రూపంలో వచ్చే ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. 2019-20కాలంలో కార్పొరేట్ పన్ను రూ. 5లక్షల56వేల 876 కోట్లుంటే.. ఆదాయ పన్ను రూ. 4లక్షల95వేల 654కోట్లు మాత్రమే ఉండేది. అయితే కేంద్రం తీసుకొచ్చిన కొత్త పన్ను విధానం.. ఉద్యోగుల్లో కలిగిన అవేర్‌నెస్ కారణంగా తర్వాత ఏడాది నుంచి ఇన్‌కం టాక్స్ రెవెన్యూ పెరుగుతూ వచ్చింది. కేవలం ఈ నాలుగేళ్లలోనే ఆదాయం పన్ను మూడింతలు పెరిగింది. 2023-24 పన్ను వసూళ్ల లెక్కలు చూస్తే.. ఇన్‌కం టాక్స్ రూ. 11లక్షల 56వేల కోట్లయింతే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 10లక్షల కోట్లు మాత్రమే. ఆదాయంపన్ను వసూళ్లు నాలుగురెట్లు పెరిగితే.. కార్పొరేట్ పన్ను వసూళ్లు నానాటికీ తగ్గుతూ వస్తున్నాయి. 2019 నుంచి 2022వరకు ఇన్‌కమ్ ట్యాక్స్ కంటే కార్పొరేట్ పన్ను వసూళ్లే అధికంగా ఉండేవి. కానీ ఇప్పుడు సీన్ మారింది. దీనికి మెయిన్ రీజన్ డిజిటల్ ఎకానమీ పెరగడమే. గతంలో కంటే.. ఇప్పుడు ఏ ట్రాన్సాక్షన్ జరిగినా ఐటీ నోటీస్ కు వెళ్తోంది. ఏ ట్రాన్సాక్షన్ జరిగినా పాన్ కార్డ్ మేండేటరీ కావడంతో.. డైరెక్ట్‌గా ఐటీకి ఇన్ఫర్మేషన్ చేరుతోంది. అంతేకాదు ప్రాపర్టీ సేల్‌లో కూడా పాన్‌కార్డ్ తప్పనిసరి చేసింది ప్రభుత్వం. అలాగే రూ. 50లక్షలు దాటిన ఏ కొనుగోలు అయినా 1శాతం టీడీఎస్ తప్పనిసరి చేసింది. రిజిస్ట్రేషన్ ఆఫీసు నుంచి ఐటీ డిపార్ట్‌మెంట్‌కు డిఫాల్ట్‌గా డేటా షేరింగ్ జరుగుతుండడంతో ఎక్కడ ఏ భారీ ట్రాన్సాక్షన్ జరిగినా ఆదాయ పన్ను శాఖ అధికారులకు తెలిసిపోతోంది. అంతేకాదు 2023లో ఐటీ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను అడాప్ట్ చేసుకోవడంతో.. ప్రతి లెక్కా పక్కాగా ఐటీకి తెలిసిపోతోంది. అందుకే భారీగా పన్ను ఆదాయం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ. 10లక్షల వరకు ట్యాక్స్ మినహాయిస్తే ప్రభుత్వంపై రూ. 50వేల నుంచి రూ. లక్షకోట్ల వరకు భారం పెరిగే అవకాశం ఉంది. అయినా కేంద్రం వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెంచేందుకు స్లాబ్ సిస్టమ్‌లో చేంజ్ తీసుకురావచ్చన్న చర్చ జరుగుతోంది. భారత్-బ్రిటన్‌ను పక్కకు తోసి ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇదెలా సాధ్యపడింది? ఇందులో కేంద్ర ప్రభుత్వ చొరవ ఉందంటున్నారు నిపుణులు. గత 20ఏళ్లలో ఇతర దేశాలకంటే భారత్ ఐటీ రంగంలో వడివడిగా ముందుకు సాగింది. ఐటీ ఆధారిత సేవలు, ఉత్పత్తుల రంగంలో భారత్ అగ్రగామిగా ఉంది. సేవల రంగంలో కూడా మిగతా అభివృద్ధి చెందిన దేశాల కంటే భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎక్కువగా ఐటీ, సేవల రంగాల్లోనే వస్తున్నాయి. ఇతర కీలక రంగాలలో ఎఫ్‌డీఐలను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తిరంగంలో వృద్ధి ఆశాజనకంగా లేదు. ఈ రంగాలపై కేంద్రం ఫోకస్ పెంచాల్సిన అవసరం ఉందంటున్నారు నిపుణులు. ఉద్యోగాల సృష్టి చేయలేని ఆర్థికాభివృద్ధి వల్ల ఎటువంటి లాభం లేదని గత కొన్నేళ్ల అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఉపాధి, ఉద్యోగాలు లేకుండా ఉన్న యువత సంఖ్య 20కోట్లుగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిపైనా ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. 2008, 2009 సంవత్సరాలలో భారత్ అత్యధిక స్థాయిలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల్ని, 2.5 శాతం జీడీపీ మేర ఆకర్షించింది. కానీ, ఆ మొత్తం క్రమంగా తగ్గిపోతూ 2021 నాటికి 1.4 శాతానికి చేరింది. నిరుద్యోగిత పెరుగుదల వల్ల ప్రజల పొదుపు గణనీయంగా పడిపోయింది. క్యాపిటల్ ఫార్మేషన్‌లో కీలకమైన పొదుపు మొత్తాలు సన్నగిల్లడంతో.. కేంద్ర ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు వివిధ మార్గాల ద్వారా అప్పులు తెచ్చుకొంటోంది. అయితే 2023నుంచి మళ్లీ పెట్టుబడులు గాడిలో పడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ లెక్కల ప్రకారం 2024?25 తొలి అర్థభాగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా ఎగిశాయి. ఏప్రిల్?సెప్టెంబర్‌లో 29.79 బిలియన్ డాలర్లు అంటే రూ. 2.4 లక్షల కోట్లు వచ్చాయి. ప్రధానంగా సర్వీసులు, కంప్యూటర్, టెలికం, ఫార్మా రంగాలకు పెట్టుబడులు పెరిగినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. గతేడాది ఇదే కాలంలో 20.5 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు మాత్రమే లభించాయి. ఈ ఏడాది రెండో త్రైమాసికం జులై?సెప్టెంబర్ లో ఎఫ్‌డీఐలు 43 శాతం వృద్ధితో 13.6 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది ఒరకంగా నిరుద్యోగితను తగ్గించే అవకాశం ఉంది. అయితే బడ్జెట్‌లో పరిశ్రమలకు ఉంకా ఊతం వచ్చేలా నిర్ణయాలు తీసుకోవాలని వ్యాపారవేత్తలు మాట.

# ప్రకాశంపై పవన్ గురి...

ఒంగోలు, జనవరి 31 ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూటే సపరేట్. రాజకీయాల్లోకి అడుగిడిన సమయం నుండి, ఇంతింతై వటుడింతై అన్న చందంగా పార్టీ అధ్యక్షుడి హోదా నుండి డిప్యూటీ సీఎంగా భాద్యతలు చేపట్టారు. పార్టీ విజయానికి అండగా నిలిచిన జనసేన క్యాడర్ ను మరింతగా బలోపేతం చేసేలా ఇటీవల పవన్ పావులు కదుపుతున్నారు. అందుకే జనసేన పార్టీ క్యాడర్ తో కూడ పవన్ తరచూ టచ్ లో ఉంటున్నారట. అయితే పవన్ కన్ను ప్రకాశం జిల్లాపై పడిందని తాజా పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది. వైసీపీకి టాటా చెప్పిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో మంత్రిగా కూడ బాలినేని భాద్యతలు నిర్వహించారు. జగన్ కుటుంబానికి సమీప బంధువైన బాలినేని చేరికతో, ప్రకాశంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. అయితే బాలినేని వెళ్లిన వెంటనే, దిద్దుబాటు చర్యల్లో భాగంగా జగన్ కూడ, జిల్లా వైసీపీ అధ్యక్ష బరిలోకి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని రంగంలోకి దింపారు. కానీ జనసేనలో చేరిన బాలినేనికి పవన్ కళ్యాణ్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. మొన్నటి వరకు భాలినేనికి ఎమ్మెల్సీ దక్కనున్నట్లు ప్రచారం కూడ సాగింది. ఈ ప్రచారంపై బాలినేని క్లారిటీ కూడ ఇచ్చారు. తమ అధినేత పవన్ చెప్పినట్లుగా వింటానని, పార్టీ కార్యకర్తగా పని చేసేందుకు కూడ తాను సిద్ధమన్నారు. ఇక్కడి వరకు ఓకే గానీ ఇటీవల ప్రకాశం జిల్లాలో జనసేనలోకి భారీ చేరికలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ ను బాలినేని కలిసిన సమయంలో పార్టీ చేరికల గురించి పెద్ద చర్చ సాగిందట. ఫిబ్రవరి 5న ఒంగోలులో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమైన బాలినేనికి, తాను కచ్చితంగా బహిరంగ సభలో పాల్గొంటానని పవన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీపరమైన కార్యక్రమం కావడంతో బాలినేని కూడా తన బలాన్ని నిరూపించుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అయితే ఇప్పటికే భారీ చేరికలకు బాలినేని స్కెచ్ వేసి సక్సెస్ అయ్యారని, ఇక బహిరంగ సభ జరగడమే తరువాయి అంటూ ప్రకాశం జిల్లాలో చర్చలు ఊపందుకున్నాయి. ఈ చేరికలు ఏ పార్టీ నుండి ఉంటాయన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఏదిఏమైనా జిల్లాలో జనసేన క్యాడర్ ను బలోపేతం చేసుకోవాలన్న లక్ష్యంతో.. పవన్ కన్ను ప్రకాశం జిల్లాపై పడిందని పొలిటికల్ టాక్ నడుస్తోంది. అయితే పవన్ ప్రకాశం పర్యటన గురించి అధికారిక ప్రకటన విడుదల కావాల్సి ఉంది.

# మెగా ఫ్యామిలీకా.... నల్లారి వారికా....

తిరుపతి, జనవరి 31 విజయసాయి రెడ్డి రాజీనామాతో ఏపీ నుంచి ఓ రాజ్యసభ సీటు ఖాళీ అయ్యింది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాబలాల నేపథ్యంలో ఆ సీటు కూటమిలోని పార్టీకే దక్కే ఛాన్స్ ఉంది. దీంతో టీడీపీ, జనసేన, టీడీపీ నుంచి ఒకరికి రాజ్యసభ పదవి వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎవరికి ఈ ఛాన్స్ దక్కుతుందోనన్న చర్చ ఏపీ పాలిటిక్స్ లో జోరుగా సాగుతోంది. అయితే.. కూటమి నుంచి బీజేపీకి ఈ సీటు కేటాయించడం దాదాపు ఖాయమైందన్న టాక్ వినిపిస్తోంది. అయితే.. చిరంజీవి లేదా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిలో ఒకరిని రాజ్యసభకు పంపించాలని బీజేపీ వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. చిరంజీవికి ఇస్తే జనసేన కూడా ఫుల్ హ్యాపీ అవుతుందన్న చర్చ బీజేపీలో సాగుతుందని సమాచారం. ఏపీలో ఎన్నికల నాటి నుంచి చిరంజీవి బీజేపీకి చాలా దగ్గర అవుతున్నారు. అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ను గెలిపించాలని స్వయంగా వీడియో విడుదల చేశారు మెగాస్టార్. సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్ రెడ్డి కోసం కూడా ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు ఆయన. ఇటీవల ఢిల్లీలోని కిషన్ రెడ్డి నివాసంలో జరిగిన సంక్రాంతి వేడుకలకు చీఫ్ గెస్ట్ గా హాజరైన చిరంజీవి స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. దీంతో చిరంజీవి బీజేపీలోకి లోకి ఖాయమన్న ప్రచారం మొదలైంది. ప్రస్తుతం రాజ్యసభ సీటు ఖాళీ అయిన నేపథ్యంలో ఆయనకు ఛాన్స్ పక్కా అన్న చర్చ సాగుతోంది. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సైతం రాజ్యసభ ఛాన్స్ కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కిరణ్ కుమార్ రెడ్డి ఓటమి పాలయ్యారు. ఒక వేళ ఆయన గెలిస్తే కేంద్ర మంత్రి పదవి ఖాయమన్న ప్రచారం కూడా సాగింది. అయితే.. రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఆయనను రాజ్యసభకు పంపించే ఛాన్స్ ఉందన్న ప్రచారం కూడా సాగుతోంది. దీంతో చిరంజీవికి రాజ్యసభ అవకాశం వరిస్తుందా? లేక కిరణ్ కుమార్ వైపు బీజేపీ మొగ్గుచూపుతుందా? లేదా మరో కొత్త వ్యక్తికి ఛాన్స్ వస్తుందా? అన్న అంశం మరికొద్ది రోజుల్లో తేలనుంది

# యమునా నది చుట్టూ రాజకీయాలు

న్యూఢిల్లీ, జనవరి 31, (న్యూస్ పల్స్) ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరింది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్‌ల అభ్యర్థులు, నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్తులు బరిలో నిలుస్తున్నారు. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా.. కొన్ని స్థానాల్లో స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు. ఓటర్ల మూడ్‌ను నిర్ణయించేది కావడంతో మూడు ప్రధాన పార్టీలు చివరి రౌండ్ ప్రచారాన్ని అత్యంత కీలకంగా భావిస్తున్నాయి.ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని యమునా నదిలో విషం కలుపుతున్నారని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం మొదలైంది. దీనిపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. హర్యానా ప్రజలు దేశభక్తులని, వారిపై ఇలాంటి ఆరోపణలు సరికాదని ప్రధాని అన్నారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా.. దీనిపై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నీరు, విషం అంశాలు కీలకంగా మారాయి.మద్యం అంశం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తొలిసారిగా ఆమ్ ఆద్మీ పార్టీని ఇరుకున పెట్టారు. పట్‌పర్‌గంజ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చౌదరి తరపున ప్రచారానికి వచ్చిన రాహుల్.. మద్యం కుంభకోణానికి మనీష్ సిసోడియా సూత్రధారి అంటూ ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్‌ను కార్నర్ చేసిన అర్వింద్ కేజ్రివాల్.. శీష్ మహల్‌లో నివసించే వారికి ప్రజల కష్టాలు కనిపించడం లేదన్నారు. ప్రధాని మోదీ, కేజ్రీవాల్ దొందూ దొందే అన్నారు. అద్దాల మేడల్లో ఉంటున్న వారు ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వుతున్నారంటూ ఆప్ కౌంటర్ ఇచ్చింది. శీష్ మహల్ ను ప్రధాని నరేంద్ర మోదీ కూడా టార్గెట్ చేశారు. మురికివాడలను ప్యాలెస్‌లుగా మారుస్తామంటూ అధికారంలోకి వచ్చిన వారు అద్దాల ప్యాలెస్‌లో నివసిస్తున్నారంటూ అర్వింద్ కేజ్రివాల్‌ను టార్గెట్ చేశారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్న మరో కీలక అంశం ఉచిత హామీలు. ఢిల్లీ ప్రజలకు 15 హామీలను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. ఆప్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఈ హామీల గురించి చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన బడా నాయకులు కూడా హామీలను ప్రస్తావిస్తూ ఓట్లు అడుగుతున్నారు.పట్పర్‌గంజ్ ర్యాలీలో ప్రధాని మోదీ కూడా హామీల గురించి ప్రస్తావించారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేరుస్తుందని ప్రధాని చెప్పారు. బీజేపీ హామీలను మోదీ హామీలుగా పరిగణించాలని..ప్రతి పని పూర్తి అవుతుందని చెప్పారు.ఢిల్లీ ఎన్నికల చివరి రౌండ్‌లో కాంగ్రెస్ కూడా 5 హామీలతో ప్రచారం చేస్తోంది. రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2500 భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది.ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2015 నుంచి ఆప్ ఇక్కడ అధికారంలో కొనసాగుతోంది. మరోసారి అక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే కేజ్రీవాల్‌ను అక్కడ గద్దె దించి అధికార పీఠాన్ని సొంతం చేసుకోవాలని కమలనాథులు పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో మెరుగైన ఫలితాలతో పరువు నిలుపుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

# విదేశాల్లో జగన్ - విజయసాయిరెడ్డి సన్యాసం

న్యూఢిల్లీ, జనవరి 31, (న్యూస్ పల్స్) అసెంబ్లీ లేదా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతూ ఉంటే ఆ పార్టీలకు చెందిన ఎంపీలందరికీ అధ్యక్షుడు దిశానిర్దేశం చేయడం సాధారణ ప్రక్రియ. రాష్ట్రం కోసం అనుసరించాల్సిన వ్యూహాలను అధినేత ఎంపీలకు సూచించి పంపిస్తారు. గతంలో ముగ్గురు ఎంపీలే ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రతి పార్లమెంట్ సమావేశానికి ముందు పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించేవారు. రెండు రోజుల కిందట కూడా ఎంపీలతో సమావేశం అయ్యారు. వారు పార్లమెంట్ లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. అయితే వైసీపీ ఎంపీలకు మాత్రం కనీసం సూచనలు సలహాలు ఇచ్చేవారు లేకుండా పోయారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం కోర్టు అనుమతితో లండన్ పర్యటనకు వెళ్లారు. నెలాఖరు వరకు కోర్టు పర్మిషన్ ఇచ్చింది. 31వ తేదీన ఆయన ఇండియాకు రానున్నారు. ఆ రోజున పాస్ పోర్టు కోర్టులో సరెండర్ చేయాల్సింది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ రావొచ్చు. అయితే పార్లమెంట్ సమావేశాలు అదే రోజున ప్రారంభమవుతున్నాయి. పార్లమెంట్ లో ఎం చేయాలన్నది వీడియో కాన్ఫరెన్స్ అయినా ఎంపీలకు దిశానిర్దేశం చేయలేదు. ఇక ఢిల్లీలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న విజయసాయిరెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుని ఆయన వ్యవసాయంలోకి దిగిపోయినట్లుగాఫోటోలు పెట్టారు. ఇప్పుడు వైసీపీ ఎంపీలకు ఎవరూ దిశానిర్దేశం చేసేవారు లేరు. లోక్ సభలో వైసీపీకి నలుగురు సభ్యులు ఉన్నారు. రాజ్యసభలో పదకొండు మంది ఉండాల్సింది నలుగురు రాజీనామా చేశారు. ఇప్పటికీ ఏడుగురు సభ్యులు ఉన్నారు. పార్లమెంట్ లో మోదీ ప్రభుత్వం కీలక బిల్లులు ప్రవేశపెట్టబోతోంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు జేపీ నుంచి స్పీకర్ కు చేరింది. ఆ బిల్లుపై ఓటింగ్ జరగాల్సి ఉంది. అలాగే మరికొన్ని కీలక బిల్లులు రానున్నాయి. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు పార్లమెంట్ ముందుకు వస్తే.. రాజ్యసభలో వైసీపీ మద్దతు బీజేపీకి అవసరం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ బీజేపీపై ఒత్తిడి పెంచేందుకు అవసరమైన వ్యూహాలను అమలు చేయవచ్చు. కానీ పార్లమెంట్ కు హాజరవడం తప్ప లోపల ఏమి మాట్లాడాలో కూడా సరైన దిశానిర్దేశం లేక.. ఎంపీలు కిందా మీదా పడే అవకాశం ఉంది.
కూటమిలో టీడీపీ, జనసేన పార్టీ ఉన్నప్పటికీ.. ఆ కూటమికి వైసీపీ మద్దతు ప్రకటించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. అంతర్గతంగా అయినా జాతీయ పార్టీల జోలికి వెళ్లవద్దని ఎవరిపైనా విమర్శలు చేయవద్దన్న సంకేతాలు ఎంపీలకు వెళ్లినట్లుగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు కానీ..ఇతర జాతీయ అంశాలపై స్పందించే అవకాశాలు ఉండకపోవచ్చని అంటున్నారు.

# ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా -నేడు ఆమే వర్థంతి




అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మరియు ఇండో-అమెరికన్ మహిళ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన కల్పనా చావ్లా కొలంబియా స్పేస్ షటిల్ ప్రమాదంలో మరణించి నేటికి సరిగ్గా 22 ఏళ్లు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ కొలంబియా నౌక ప్రమాదానికి గురికావడంతో అమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు ప్రాణాలు కోల్పోయారు. కల్పనా చావ్లా 1962 మార్చి 17 న హరియాణాలోని కర్నాల్‌లో ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు.లింగవివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహా. చిన్ననాటి నుంచే ఆకాశంలో విహరించాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1980లో అమెరికా వెళ్లారు.టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. అదే ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు.తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్షయానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు.ఆ తర్వాత యాత్ర ముగించుకుని వస్తుండగా 2003 ఫిబ్రవరి 1 న కొలంబియా వ్యోమనౌక కూలిపోవడంతో ఆమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు దుర్మరణం పాలయ్యారు. ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ జీన్ పియరీ హ్యారీసన్‌ను 1983లో కల్పన వివాహం చేసుకున్నారు. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అందజేస్తుంది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు.

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

### 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సోషల్ వెల్ఫేర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ నాగమణి

నూజివీడు ఏలూరు జిల్లా నూజివీడు పట్టణం లో ఎంప్లాయిస్ కాలనీలో గురువారం రాత్రి ఏసీబీ రైడింగ్ తీవ్రసంచలనం కలిగించింది. సోషల్ వెల్ఫేర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ నాగమణి 30 వేల రూపాయలు నగదు లంచం తీసుకుంటూ పట్టుపడ్డారు. హాస్టల్లో స్వీపర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఝాన్సీ అనే ఉద్యోగి నుండి లంచం డిమాండ్ చేయడంతో ఏలూరు లో ఏసీబీ ని ఆశ్రయించినట్లు ఎసిబి డిఎస్పి సుబ్బరాజు వెల్లడించారు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిబి డిఎస్పి సుబ్బరాజు వివరించారు. ఈ కేసు దర్యాప్తులో ఏలూరు ఏసీబీ సీఐ ఎం బాలకృష్ణ, కే శ్రీనివాస్, రాజమండ్రి సీఐ ఎన్వి భాస్కరరావు పాల్గొన్నారు..

# నేడు భారతీయ తీర రక్షణ దళ దినోత్సవం




భారతీయ తీర రక్షణ దళం 1977 ఫిబ్రవరి 1న ఏర్పాటైంది. 1978 ఆగస్టు 18న తీరరక్షక దళ చట్టాన్ని చేయడంతో ఈ రక్షణ దళం భారత యూనియన్ సాయుధ బలంలో ఒక భాగంగా రూపొందింది. 10 ఓడరేవులు, 3,700 కి.మీ. తీరప్రాంత సరిహద్దులను శత్రువుల బారి నుంచి కాపాడడం, తీరం వెలుపల ఉన్న పారిశ్రామిక స్థావరాలను రక్షించడం, ఆపదలో ఉన్న మత్స్యకారులను రక్షించడం, స్మగ్లింగ్ వ్యతిరేక చర్యలలో కస్టమ్స్ శాఖకు తోడ్పాటు అందిస్తూ, సముద్ర సంబంధ వాతావరణ రక్షణ మొదలైనవి ఈ దళం విధులు. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌక దళం అవసరం ఏర్పడింది. ఇందు కారణంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. 1971 ఆగస్టులో సమితి తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీర రక్షణకు కావాల్సిన వనరులను నౌక దళానికి సమకూర్చింది. కొంత కాలం తరువాత అప్పటి నౌక దళాధిపతి అడ్మిరల్ కోహ్లీ ఒక స్వతంత్ర బలగ ఏర్పాటునకు రక్షణ శాఖ కార్యదర్శికి ప్రతిపాదించారు. ఇందు కారణముగా సెప్టెంబర్ 1974, రుస్తుంజి సమితి ఏర్పాటు అయింది. సమితి నివేదిక కారణంగా, 1978 ఆగష్టు 18న పార్లమెంట్ తీర్మానం ఆధారంగా భారతీయ తీరరక్షక దళం ఏర్పాటైంది. వైస్ అడ్మిరల్ వి ఏ కామత్ మొదటి అధిపతి గా నియమించబడ్డారు. ఏర్పాటు సమయంలో ఏడు నౌకలు కేటాయించబడ్డాయి. అప్పటి నుండి దళంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. కోస్ట్ గార్డ్ దేశం యొక్క సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు జాతీయ భద్రతను ప్రోత్సహించడానికి నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

## ఎన్టీఆర్ మార్గ్ లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ వాకథాన్ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

### జెండా ఊపి వాకథాన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### వాకథాన్ లో భారీగా పాల్గొన్న విద్యార్థులు

హైదరాబాద్ శుక్రవారం నాడు ఎన్టీఆర్ మార్గ్ లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం జరిగింది. రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పై ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ వాకథాన్ లో విద్యార్థులు ,రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హజరయ్యారు.
ఈ ర్యకాక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ , రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, , కార్పొరేటర్ విజయారెడ్డి , రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జేటీసీ లు తదితరులు పాల్గోన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రహదారి భద్రత మన అందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల మన అందరికీ అవగాహన కలిగించుకున్నాం. రోజూ వారి జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిని ఒక్కరినైన కాపాడితే మన జీవితంలో మనకి తృప్తిని ఇచ్చేది గా భావిస్తాం.. 25 సంవత్సరాలలో రాజకీయంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నాం. ఇది రవాణా శాఖ ముఖ్యమైన కార్యక్రమం. కేంద్ర మంత్రి గడ్కారీ రోడ్డు భద్రత వారోత్సవాలు నుండి ప్రాధాన్యత ను పెంచి రోడ్డు భద్రత మాసోత్సవాలు చేశారుదాదాపు 15 లక్షల మంది విద్యార్థులను ప్రజలను భాగస్వామ్యం చేసి 33 జిల్లాల్లో అనేక కార్యక్రమాలు చేసిన రవాణా శాఖ అధికారులకు అభినందనలు. ప్రభుత్వం చేయాల్సిన కార్యక్రమాలు చేస్తుంది.రాష్ట్రంలో ఎక్కడైతే బ్లాక్ స్పాట్స్ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి తొలగించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చూస్తుంది. రహదారి భద్రత రాబోయే కాలంలో విద్యార్థులు చదువుకోవడానికి పాఠ్యాంశం పెట్టే కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం చూస్తుంది. రవాణా శాఖ అధికారులు వినియోగించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

# ఆ పథకాలకు మళ్లీ బ్రేక్ ?

హైదరాబాద్, జనవరి 31 తెలంగాణలో అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా.. చాలా హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. దీంతో విపక్షాలనుంచి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు ప్రజల్లో కూడా ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోంది. దీనిని పసిగట్టిన రేవంత్ సర్కార్ కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభించింది. జనవరి 26న వీటిని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇందులో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాలు ఉన్నాయి. అయితే ప్రారంభించిన నాలుగు రోజులకే వీటికి బ్రేక్ పడింది. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీస్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నిబంధనల ప్రకారం పథకాలను నిలిపివేయాల్సి ఉంటుందని ఎన్నికలక కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని తెలిసే తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కోడ్ వంకతో ఇప్పుడు వాటిని పక్కన పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ఏడాదంతా వరుసగా ఎన్నికలు ఉండడంతో పథకాలు అమలు ఇప్పట్లో అమలయ్యే అవకాశం లేదన్న చర్చ కూడా జరుగుతోంది.ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రైతులకు యాసంగి పంటలకు అందిస్తామన్న పెట్టుబడి సాయం రైతుభరోసా డబ్బులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటికే వరినాట్లు పూర్తయ్యాయి. అయినా పెట్టుబడి అందలేదు. గత యాసంగి, వానాకాలం పాత పద్ధతిలోనే రైతుబంధు అందించింది. ఈ యాసంగి నుంచి రూ.6 వేల చొప్పును పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించింది. కానీ, ఇప్పుడు ఎన్నికల కోడ్‌రావడంతో రైతు భరోసాను కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పథకం ప్రారంభించిన మూడు రోజులు గడిచినా.. కొంత మంది ఖాతాల్లోనే డబ్బులు జమయ్యాయి.పేదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలిపింది. ఎన్నికల సమయంలోనే హామీ ఇచ్చింది. అయితే 14 నెలలుగా పథకం అమలు కాలేదు. దీంతో పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. సర్వేలు, గ్రామసభలు నిర్వహించి ఎట్టకేలకు జనవరి 26న పథకం ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పుడు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిధులు విడుదల ఏయలేని పరిస్థితి. దీంతో ఇదిరమ్మ ఇళ్లకు మరోసారి బ్రేక్ పడింది. ఈ ఏడాది కూడా మోక్షం కలుగకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ పరిస్థితి కూడా ఇంతే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆగిపోయిన పథకాలు ఈఏడాదిలో తిరిగి ప్రారంభించే పరిస్థితి లేదు. ప్రస్తుతం అమలులోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మార్చి మొదటి వారంలో ముగుస్తుంది. ఆ తర్వాత మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఏడాదంతా కోడ్‌తోనే గడిచిపోయే అవకాశం ఉంది. దీంతో ఈ ఏడాది కొత్త పథకాలు అమలయ్యే అవకాశం కనిపించడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతికి కొత్త పథకాలు ప్రారంభిస్తుందని మొదట ప్రకటించింది. తర్వాత దానిని జనవరి 26కు వాయిదా వేసింది. దీంతో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే ఇలా చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంక్రాంతికి ప్రారంభించి ఉంటే ఇప్పటికే రైతుభరోసా నిధులు అయినా రైతులకు సమయానికి అందేవని రైతులు అంటున్నారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగియడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికి పంట కాలం పూర్తి కావస్తుంది. అదునుకు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఉన్న పథకాల అమలే భారంగా మారిన నేపథ్యంలో కొత్త పథకాల అమలు సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే రేవంత్ సర్కార్ మొక్కుబడిగా ప్రారంభించి ఎన్నికల కోడ్ సాకుతో నిలిపివేసిందన్న ప్రచారం జరుగుతోంది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలుగు సినిమా హీరో విశ్వక్ సేన్

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలుగు సినిమా హీరో విశ్వక్ సేన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

# కేంద్ర బడ్జెట్ పై కోటి ఆశలు

హైదరాబాద్, జనవరి 31 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌పై తెలంగాణ సర్కారు ఆశలు పెట్టుకుంది. పలు భారీ పథకాలకు సాయం చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరింది. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.హైదరాబాద్ రిజినల్ రింగ్ రోడ్డు, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో విస్తరణ, స్కిల్స్, స్పోర్ట్స్ వర్సిటీలు, ఫ్యూచర్ సిటీ.. వంటి పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది.

2.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణ కోసం చేపడతామని చెప్పిన ప్రాజెక్టులకు కూడా నిధులు ఇవ్వాలని రేవంత్ సర్కారు డిమాండ్ చేస్తోంది.

3.మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే పలు పనులకు రూ.14 వేల కోట్లు అవసరమని.. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. దీనికి దశలవారీగా నిధులు ఇవ్వాలని కోరుతోంది.

4.ఇటు గోదావరి జలాల తరలింపు, గ్రేటర్ హైదరాబాద్‌కు భవిష్యత్తులో తాగునీటి అవసరాలు తీర్చేందుకు, మూసీలో శుద్ధమైన జలాల ప్రవాహంతో నగర వాసుల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు నిధులు అవసరం అని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి విన్నవించింది.

5.హైదరాబాద్ నగరంతో ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానం చేస్తూ చేపట్టే రేడియల్ రోడ్ల నిర్మాణాని కూడా.. నిధులు కావాలని రేవంత్ సర్కారు ప్రతిపాదనలు పంపింది.

6.శంషాబాద్ విమానాశ్రయం నుంచి హైదరాబాద్ నలుమూలలకు మెట్రోరైలు విస్తరణ కోసం నిధులు కావాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దీని వల్ల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించింది.

7.కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు పెంచాలని కోరుతోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గ్రాంటుగా రూ.13,179 కోట్లు రాగా.. 2023-24లో రూ.41,259 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేశారు. కానీ.. రూ.9,730 కోట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పలు పథకాలకు నిధులు కేటాయించలేదు.

8.గతేడాది దాదాపు 76 శాతం గ్రాంటుల్లో కోత పడింది. దీంతో 2024-25 తెలంగాణ బడ్జెట్‌లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంటును రూ.21,636 కోట్లుగా చూపారు. కానీ గత 9 నెలల్లో రూ.4,771 కోట్లు మాత్రమే వచ్చాయి. మూడు నెలల్లో మరో రూ.5 వేల కోట్లకు మించి రాకపోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

9.గతంలో భారీగా కోత పడిన నేపథ్యంలో.. వచ్చే ఏడాది అన్ని పథకాలకు కలిపి గ్రాంట్లుగా దాదాపు రూ.30 వేల కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్టు సమాచారం.

10.తెలంగాణ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో కేంద్రం నుంచి నిధులు రాకపోతే.. ప్రతిష్టాత్మక పథకాలు, ప్రాజెక్టులకు డబ్బుల కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఇక అద్దంలా తెలంగాణ రోడ్లు

వరంగల్, జనవరి 31తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖకు చెందిన రహదారుల అభివృద్ధికి.. జిల్లాల వారీగా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. మొత్తం 27,700 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బీ రోడ్లు ఉన్నాయి. ఇందులో 25,643 కిలో మీటర్ల బీటీ, 882 కిలోమీటర్ల సీసీ రోడ్లు ఉన్నాయి. మిగతావి కంకర, మట్టి రోడ్లు ఉన్నాయి. వీటిల్లో గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తామని.. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రహదారి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.గత కొన్నేళ్లుగా గ్రామాల్లో పలు చోట్ల రోడ్డు విస్తరణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. గత ఏడాది భారీ వర్షాలకు పలు జిల్లాల్లో రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో 12 వేల కిలోమీటర్ల మేర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని గతంలో రోడ్లపై నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

2.ప్రధానంగా గ్రామీణ రోడ్లకు మహర్దశ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. అందులో భాగంగా జిల్లాల్లో అభివృద్ధి చేయాల్సిన రోడ్లు, చేపట్టాల్సిన విస్తరణ పనులు, కొత్త వంతెనలు, కల్వర్టుల నిర్మాణంపై అధికారులు రెండు నెలలుగా కసరత్తు చేశారు.

3.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. వివిధ రూపాల్లో ప్రభుత్వం నిధులు సేకరించింది. త్వరలోనే రోడ్ల అభివృద్ధికి కావాల్సిన నిధులను విడుదల చేయనుంది.

4.గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలకు పెద్దఎత్తున రోడ్లు ధ్వంసమయ్యాయి. వంతెనలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.15 కోట్లు మంజూరు చేశారు. వీటితో ప్యాచ్‌వర్క్‌లు చేశారు.

5.వర్షాలకు పాడైన 1,600 కిలో మీటర్ల రాష్ట్ర రోడ్లు, ప్రధాన జిల్లా రోడ్లు, 800 కిలోమీటర్ల మేర ఇతర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.

6.తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల పరిధిలోని రోడ్ల అభివృద్ధి, వంతెనల నిర్మాణానికి ఒక్కొక్కరు రూ.50 కోట్లతో ప్రతిపాదనలను పంపించారు.

7.కేంద్రం అందించే సీఆర్ఐఎఫ్ ఫండ్‌ను రోడ్ల అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయి.

8.ఆర్ అండ్ బీకి చెందిన ప్రధాన ఎన్‌హెచ్, రాష్ట్ర రోడ్లను.. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ సంస్థకు టెండర్లు పిలవడంపై అధికారులు దృష్టి సారించారు.

9.అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి.. రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. దీంతో చాలా గ్రామాల రూపురేఖలు మారిపోనున్నాయి.

# ఎన్నికల కోసం పార్టీల పావులు

కరీంనగర్, జనవరి 31 ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాల పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల నాగారా మ్రోగింది. ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. మార్చి 29 తో ప్రస్తుతం ఎమ్మెల్సీల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తారు. మూడు నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 11న నామినేషన్లను పరిశీలించి, ఉపసంహారణకు ఫిబ్రవరి 13 వరకు గడువు ఇచ్చారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపడుతారు.కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ప్రస్తుతం 3లక్షల 41 వేల 313మంది పట్టభద్రుల ఓటర్లు... 25 వేల 921 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. ఇటీవల కొత్తగా ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించగా 11056 మంది పట్టభద్రులు, 2148 మంది టీచర్లు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. అవి ఓకే అయితే పట్టభద్రుల ఓటర్ల సంఖ్య 352369 కి చేరనుంది. అలాగే టీచర్ల ఓటర్లు 28069 మంది కానున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఉత్తర తెలంగాణలోని 15 జిల్లాల్లో పట్టభద్రుల కోసం 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ల పోలింగ్ కోసం 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి వ్యవహరిస్తారు. కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ లు స్వీకరిస్తారు. షెడ్యూల్ వెలువడడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ అధికారులతో సమావేశమై నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు.ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని, ఎన్నికలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ ముగిసే వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉండడంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. బిజెపి ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. బిఆర్ఎస్ పోటీ చేయాలా వద్దా అనే విషయంపై తర్జనభర్జన పడుతుంది. బిజెపి పట్టభద్రుల అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లాకు చెందిన గోదావరి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెద్దపల్లి జిల్లాకు చెందిన మాల్క కొమరయ్య పేర్లను ఖరారు చేసింది. ప్రచారం మొదలు పెట్టింది.ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి కరీంనగర్ కు చెందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయ అరంగేట్రం చేసిన ప్రసన్నకుమార్ టికెట్ ఆశిస్తున్నారు. ఇదివరకే పీసీసీ చీఫ్ నేతృత్వంలో జరిగిన పార్టీ ప్రాతినిధుల సమావేశంలో సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని తీర్మానించి అధిష్టానానికి పంపించారు. అయితే జీవన్ రెడ్డి పోటీకి ఆసక్తి చూపని పరిస్థితుల్లో నరేందర్ రెడ్డి పేరును పార్టీ పెద్దలు పరిశీలిస్తున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండగా ప్రతిపక్ష హోదాలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడమే నయం అన్నట్లుగా భావిస్తుంది. ఆ పార్టీ నుంచి కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ టికెట్ ఆశిస్తూ ప్రచారాన్ని చేపట్టారు. అయితే టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2018లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని పోటీలో నిలపలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రవీందర్ సింగ్ కు మద్దతు ఇచ్చింది.అధికారంలో ఉన్నప్పుడే పోటీలో అభ్యర్థి నిలపకుండా మద్దతిచ్చిన అభ్యర్థి గెలిపించుకోలేని పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం రెండు అధికార పార్టీల మధ్య గెలుపు అసాధ్యమని బిఆర్ఎస్ బావిస్తుంది. పార్టీ పరంగా పోటీ చేయకపోవడమే గౌరవంగా ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ బరిలో ఉంటుందా ఉండదా అనే విషయాన్ని పక్కన పెడితే స్వతంత్ర అభ్యర్థులుగా పాతికమంది బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి.

# కోమటిరెడ్డికి మైనస్ లే ఎక్కువ



నల్గోండ, జనవరి 31, కాంగ్రెస్ లో ప్రజాస్వామ్యం పాళ్లు ఎక్కువ. అందులోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలకు మరింత స్వేచ్ఛ ఎక్కువ. కోమటిరెడ్డి నిత్యం సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు. వివాదాల అంచునే ఆయన నడుస్తుంటారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరు అందరికీ తెలిసిందే. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా ఎవరికీ ఆశ్చర్యం కలగక మానదు. అలాగే ఆయన చేసే వ్యాఖ్యలు కూడా పెద్దగా సంచలనం అనిపించదు. ఒకరకంగా ఆయన కామెంట్స్ ను పట్టించుకోవడం క్యాడరే మానేసింది. ఎందుకంటే..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏదో ఆశించి చేసే వ్యాఖ్యలుగానే అందరూ చూస్తారు. అందుకే ఆయన తీసుకునే నిర్ణయాలు,చేసే వ్యాఖ్యలపై కార్యకర్తల నుంచి నేతలు సహా ఎవరూ సీరియస్ గా తీసుకోరు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి చేసిన కామెంట్స్ నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. అయినా పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. ఆయనింతేలే అన్నట్లు పార్టీ నేతలు కూడా వ్యవహరిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడులో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ తమ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు న్యాయం చేయలేకపోతున్నామని తెలిపారు. సక్రమంగా పథకాలు అమలు చేయలేకపోతున్నామని, లబ్దిదారులు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనడం అక్కడ ఉన్న కాంగ్రెస్ నేతలను విస్తుబోయేలా చేసింది. గత కేసీఆర్ ప్రభుత్వమే బాగుందంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కితాబివ్వడం కూడా చర్చనీయాంశమైంది. గ్రామ సభల్లో జనం తిరగబడుతున్నారని, అధికారులను నిలదీస్తున్నారని, ప్రభుత్వాన్ని తిడుతున్నారని కూడా వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కో?సమే ఈ రకమైన వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే త్వరలో తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణ జరగనున్న నేపథ్యంలో? తనకు కేబినెట్ లో చోటు కావాలని ఆయన గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఆయన తొలుత కాంగ్రెస్ లో ఉండి రేవంత్ రెడ్డికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చినప్పుడు వ్యతిరేకించి బయటకు వచ్చారు. మునుగోడు ఎమ్మెల్యేగా కూడా రాజీనామా చేశారు. తర్వాత ఆయన బీజేపీలో చేరి మునుగోడు ఉప ఎన్నికలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పట్లో కాంట్రాక్టుల కోసమే ఆయన బీజేపీలో చేరినట్లు పెద్దగా ప్రచారం జరిగినా, ఆయన మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వాన్ని వ్యతిరేకించి రాజీనామా చేశారు. . అందువల్ల ఆయనను కేబినెట్ లో తీసుకునే విషయంలో ఇటు రేవంత్ కాని, అటు హైకమాండ్ కానీ సుముఖంగా ఉండే అవకాశం లేదు. దీంతో పాటు ఇప్పటికే నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉండగా మూడో వ్యక్తికి, అదే జిల్లాకుచెందిన ఒకే కుటుంబానికి రెండు పదవులు ఇస్తారా? అన్న అనుమానం కూడా లేకపోతేదు. కేబినెట్ విస్తరణలో మరో ఆరుగురికి అవకాశం ఉంటుంది. అందులో సామాజికవర్గం పరంగా చూసుకున్నా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మైనస్ గా మారనుంది. అదే సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేకపోవడంతో అక్కడి నుంచి ఇద్దరికి చోటు కల్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి రాదన్న ఫ్రస్టేషన్ లోనే ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారంటూ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# కొత్త సీఎస్ ఎవరు... ప్రస్తుత సీఎస్ లో కనిపించని సీరియస్ నెస్

హైదరాబాద్, జనవరి 31, పరిపాలనా పెద్దగా ఉన్న చీఫ్ సెక్రెటరీ సీరియస్‌గా ఉంటే కార్యదర్శి మొదలు కలెక్టర్ వరకు చిత్తశుద్ధితో పనిచేసేవారని, కానీ ఏడాది కాలంగా శాంతికుమారి పనితీరును పరిశీలిస్తే అలాంటి అభిప్రాయం కలగడం లేదన్నది ఆ చర్చల్లోని కీలకమైన అంశం. సీఎం ఆలోచనలకు, వేగానికి తగ్గట్టుగా పాలనా యంత్రాంగాన్ని నడిపించడంలో చీఫ్ సెక్రెటరీ తనదైన ముద్ర వేసుకోలేకపోయారన్న టాక్ గట్టిగానే వినిపిస్తోంది. ఐఏఎస్ ఆఫీసర్లలోనూ సీరియస్‌నెస్ లేకపోవడంతోనే ప్రభుత్వం విమర్శలపాలు కావడానికి మెయిన్ రీజన్‌గా చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వం మారినప్పుడు.. సహజంగానే చీఫ్ సెక్రెటరీని మార్చే సంప్రదాయం ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఆమెపై ఎంతో నమ్మకంతో అదే బాధ్యతల్లో కొనసాగించారని, చివరకు ఆర్థిక ఇబ్బందుల మధ్యే స్కీంల లబ్ధిని ప్రజలకు అందిస్తున్నా.. విమర్శలు రావడం సెక్రెటేరియట్‌లోని ఉన్నతధికారుల్లో చర్చకు దారి తీసింది.ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేయాల్సిన అధికార యంత్రాంగాన్ని నడిపించాల్సిన సీఎస్ విమర్శలకు తావులేని తీరులో వ్యవహరించాల్సి ఉంటుందని, కానీ ముఖ్యమంత్రి, క్యాబినెట్ స్థాయిలో తీసుకునే నిర్ణయాల అమలులోనూ లోపాలు జరగడాన్ని ఎత్తిచూపుతున్నారు. పాలనా వ్యవస్థలో అలసత్వం, నిర్లక్ష్యం పేరుకుపోయిందన్న చర్చ నడుస్తోంది. అధికార యంత్రాంగానికి అధిపతిగా ఉండే సీఎస్ మొదలు వివిధ శాఖల్లోని కార్యదర్శులు, కలెక్టర్ స్థాయి వరకు విధుల పట్ల సీరియస్‌గా లేరేనే విమర్శలు వస్తున్నాయి.చీఫ్ సెక్రెటరీ ఎవరినీ కలవరు.. చొరవ తీసుకొని కలవడానికి వచ్చిన కార్యదర్శులు, శాఖాధిపతులకు టైం ఇవ్వరు అనే విమర్శలు సచివాలయంలో బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఓ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఓ రోజు అదనంగా ఉంటే ఎవరికి చెప్పావు.. ఎందుకున్నావ్ అంటూ చీఫ్ సెక్రటరీ మందలించిన విషయం పలువురు ఐఏఎస్‌ల మధ్య చర్చకు దారితీసింది. సీఎం సూచనలతోనే ఢిల్లీలో ఉన్నా అంటూ ఆయన బదులివ్వడంతో నొచ్చుకున్నారని కూడా వారి మధ్య గుసగుసలకు కారణమైంది. గతంలో రుణమాఫీ విషయంలో, తాజాగా గ్రామసభల్లో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వరకు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆయా శాఖల అధికారులను, కలెక్టర్లను గైడ్ చేసి పనిచేయించుకోవడంలో ఆమె పనితీరుపై పలువురు అధికారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి.కొన్ని శాఖల్లో అధికారులు మంత్రులకు కూడా వివరాలను ఇవ్వడంలేదనే విమర్శలు ఉన్నాయి. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఒక మంత్రి ఇటీవల ఈ శాఖ నుంచి తప్పుకోవడమే బెటర్ అనే అభిప్రాయానికి వచ్చారట. అడిగిన సమాచారాన్ని తన శాఖ అధికారులు ఇవ్వడమేలేదని ఓ మహిళా మంత్రి ఇటీవల వాపోయారట. చీఫ్ సెక్రెటరీ దృష్టికి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ద్వారా, సీఎంఓ అధికారుల ద్వారా తీసుకెళ్ళినా ఫలితం లేదని సైలెంట్ అయిపోయారన్న చర్చ జరిగింది.ప్రభుత్వ ఉద్దేశాలకు, లక్ష్యానికి అనుగుణంగా అధికారులను నడిపించాల్సిన సీఎస్.. సీఎం ఆదేశాలను నిరంతరం ఫాలో అప్ చేయడంలో పలువురు ఐఏఎస్‌లు ఆమెను వేలెత్తి చూపుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇక వివిధ శాఖల కార్యదర్శులకు చీఫ్ సెక్రెటరీకి మధ్య గ్యాప్ ఉన్నట్లు.. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఆ శాఖలతో ఫాలో అప్ సమీక్షలు మొక్కుబడిగా జరుగుతున్నాయినేది మరో ఆరోపణ.ఇందుకు కొన్ని ఉదాహరణలనూ సెక్రెటేరియట్‌లోని ఆఫీసర్లు, కింద శ్రేణిలో ఉన్న సిబ్బంది ప్రస్తావించినట్లు తెలుస్తోంది. సంక్షేమ హాస్టళ్లను బ్యూరోక్రాట్లు సందర్శించాలని, రాత్రి నిద్ర చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపాలని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా అమల్లోకి రాలేదనేది ప్రధానంగా చర్చ నడుస్తోంది. ఒకరిద్దరు కలెక్టర్లు తప్ప సీఎం ఆదేశాలను పట్టించుకున్న అధికారులే లేరట. ఒకటికి రెండు సార్లు సీఎం స్వయంగా బ్యూరోక్రాట్లకు గుర్తు చేయాల్సి వచ్చిందని తెలుస్తోంది.ఆ తర్వాత ఫలితం అంతంత మాత్రమే. ప్రభుత్వాన్ని విమర్శించడానికి ప్రతిపక్షాలకు ఇది ప్రచారాస్త్రంగా మారినట్లు సమాచారం. ఉన్నత స్థాయి సమీక్షల్లో, జిల్లా సదస్సుల్లో, కలెక్టర్ల సమావేశాల్లో ముఖ్యమంత్రి చెప్పినా దాన్ని అమలు చేయించడంలో సీఎస్ సీరియస్‌గా ఉంటే పరిస్థితి ఈ స్థాయికి చేరుకునేది కాదన్నది వారి అభిప్రాయం.

సీఎస్‌కు, సెక్రెటరీలకు మధ్య చోటుచేసుకున్న సమన్వయలేమి చివరకు కలెక్టర్‌కు, సచివాలయానికి మధ్య కూడా కొనసాగుతున్నదనే ఆరోపణలూ వస్తున్నాయి. కేంద్ర మంత్రి ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఓ కలెక్టర్ వ్యవహరించిన తీరుపై రాష్ట్ర మంత్రి మందలించటం వైరల్ అయింది గానీ.. అక్కడ జరిగిన లోపాలు, నిర్లక్ష్యంపై సీఎస్ తీసుకున్న క్రమశిక్షణా చర్యలేవన్న అంశాన్ని పలువురు బ్యూరోక్రాట్లు ప్రస్తావించారు.చాలా డిపార్టుమెంట్లలో ఇదే తరహా నిస్తేజం, స్తబ్ధత నెలకొన్నదని, చీఫ్ సెక్రెటరీ సీరియస్‌గా ఉంటే క్షేత్రస్థాయిలో పనులు లోపాల్లేకుండా సజావుగా జరిగేవని, గ్రామసభల్లో పొరపాట్లకు ఆస్కారం ఉండేది కాదని, ఇది లోపించడంతోనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి చాన్స్ ఇచ్చినట్లయిందన్నది వారి భావన. ఇప్పుడు సీఎస్ పనితీరుపై ఇటు అధికారులు, ప్రజల్లోనూ చర్చలు జరుగుతున్నాయి

రేసులోముగ్గురు

తెలంగాణకు కొత్త సీఎస్ ఎవరు అనేదానిపై ఇప్పుడు ఐఏఎస్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి పదవికాలం 2025 ఏప్రిల్ 7వ తేదీతో ముగియనుంది. దీంతో తదుపరి సీఎస్ ఎవరనే చర్చ మొదలైంది. ఇప్పటికే పలువురు సీనియర్ ఐఏఎస్?లు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. రేసులో జయేశ్ రంజన్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, శశాంక్ గోయల్ తదితరులు ముందు వరుసలో ఉన్నారు. మరి వీరిలో ప్రభుత్వం ఎవరివైపు మొగ్గు చూపుతుంది అన్నది చూడాలి. 1989 బ్యాచ్‌కు చెందిన శాంతికుమారి బీఆర్ఎస్ హయాంలోనే సీఎస్గా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఆమె రికార్డు సృష్టించారు. 2023 జనవరి 11న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఈమె 2025 ఏప్రిల్ వరకు పదవిలో కొనసాగనున్నారు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎస్ ను మార్చుతారన్న చర్చ నడించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండా శాంతి కుమారినే ఆ పదవిలో కొనసాగించింది. ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ 1992 బ్యాచ్ కు చెందినవారు. ప్రస్తుతం ఈయన ఐటీ, ఇండస్ట్రీస్ స్పెషల్ సీఎస్గా కొనసాగుతున్నారు. ఆయనకు ఇంకా రెండున్నరేండ్ల సర్వీస్ ఉంది. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి వికాస్ రాజ్ కు ఇంకా మూడేళ్ల సర్వీస్ ఉంది. ప్రస్తుతం ఈయన ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సాధారణ ఎన్నికల్లో ఈయన సీఈవోగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. ఇటీవల సీఎస్ శాంతి కుమారి సెలవుపై వెళితే.. వికాస్ రాజ్కే తాత్కాలిక బాధ్యతలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 1990 బ్యాచ్కు చెందిన సీనియర్ ఐఏఎస్ శశాంక్ గోయల్ కూడా సీఎస్ రేసులో ఉన్నారు. ఇప్పుడున్న ఐఏఎస్లో అందరి కంటే ఆయనే సీనియర్. ప్రస్తుతం ఎంసీహెచ్ఆర్డీ డీజీగా పనిచేస్తున్నారు. ఈయన రిటైర్ కావడానికి ఇంకా ఏడాదిన్నర టైమ్ మాత్రమే ఉంది. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు ఈ ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ స్పెషల్ సీఎస్గా ఈయన కొనసాగుతున్నారు.

# సినిమా



## నిర్మాత వేదరాజు టింబర్ మృతి



టాలీవుడ్ సినీ పరిశ్రమలో విషాదం జరిగింది. సినీ నిర్మాత వేదరాజు టింబర్ ఇవాళ ఉదయం తన తుది శ్వాస విడిచారు. సినిమాలపై ఉన్న ఇష్టం, ప్రేమతో రియల్ ఎస్టేట్ రంగంలో బిజీగా ఉంటూనే సినీ నిర్మాణంలోకి వచ్చారు. వేదరాజు టింబర్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. వేదరాజు వయసు 54 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఊపరితిత్తులకు సంబంధించిన అనారోగ్య సమస్యతో వేదరాజు ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న ఆయన ఇవాళ ఉదయం తుది శ్వాస విడిచారు. త్వరలోనే ఆరోగ్య సమస్య నుంచి కోలుకుని బయటపడి ఆరోగ్యంగా ఇంటికి తిరిగొస్తారని అనుకుంటున్న టైమ్ లో వేదరాజు మృతి చెందడం అందరినీ విషాదంలో నింపింది. సాయి పల్లవి వ్యక్తిత్వానికి ఫ్యాన్ అయిపోయా: చందూ మొండేటి వేదరాజుకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. హైదరాబాద్ నగరంలో శుక్రవారమే ఆయన అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుటుంబీకులు తెలిపారు. సినిమాలపై ఉన్న మక్కువతోనే ఆయన చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారని, మరో సినిమా నిర్మాణానికి ప్లాన్ చేస్తున్న టైమ్ లో ఇలాంటి దుర్ఘటన జరిగిందని ఆయన సన్నిహితులు వివరించారు. వేదరాజు రెండు సినిమాలను నిర్మించగా, ఆ రెండు సినిమాలూ అల్లరి నరేష్ తోనే తీశారు. అందులో ఒక సినిమా అల్లరి నరేష్, స్నేహా ఉల్లాల్ జంటగా నటించిన మడతకాజా సినిమాను నిర్మించారు. ఊసరవెల్లి, దూకుడు సినిమాలతో రిలీజైన ఆ సినిమా ఫ్లాప్ గా నిలిచింది.

## వరల్డ్ నెం.1 వెబ్ సిరీస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్



గత పదేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా ఓటీటీ మార్కెట్ విపరీతంగా పెరిగింది. ఇండియాలో గత ఐదేళ్లుగా ఓటీటీ మార్కెట్ పెరిగింది. ఇప్పటి వరకు వచ్చిన వెబ్ సిరీస్‌ల్లో 'స్క్విడ్ గేమ్' అత్యధిక ప్రేక్షకాధరణ దక్కించుకున్న సిరీస్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికులు చూసిన వెబ్ సిరీస్‌గా రికార్డ్ సొంతం చేసుకుంది. నెట్ ఫ్లిక్స్ ద్వారా స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్ సిరీస్ ఇప్పటికే రెండు సీజన్‌లు వచ్చింది. మొదటి సీజన్ సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో రెండు, మూడు సీజన్‌లను ఒకేసారి షూట్ చేశారు. రెండో సీజన్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన విషయం తెల్సిందే. పుష్ప 2: రీ లోడెడ్ వెర్షన్ ఓటీటీలో కి వచ్చేసింది! మొదటి సీజన్‌కి ఏమాత్రం తగ్గకుండా రెండో సీజన్‌కి మంచి స్పందన వచ్చింది. మరోసారి ప్రపంచ వ్యాప్తంగా స్క్విడ్ గేమ్ గురించి చర్చ మొదలైంది. అత్యంత దారుణాలు ఉండే ఈ వెబ్ సిరీస్‌ను ప్రేక్షకులు ఇంతగా ఎలా చూస్తున్నారు బాబోయ్ అంటూ చాలా మంది ఈ వెబ్ సిరీస్‌ను చూస్తున్నారు. ఒక్క ఎపిసోడ్ చూడటం మొదలు పెడితే మైండ్‌లో అలాగే ఉండి పోతుంది. మొత్తం అన్ని ఎపిసోడ్స్ చూసే విధంగా ప్రేక్షకులను ప్రేరేపిస్తుంది. సిరీస్ మొదటి ఎపిసోడ్ నుంచి ప్రేక్షకులను ఒక ప్రపంచంలోకి తీసుకు వెళ్తారు. అక్కడ నుంచి అంత ఈజీగా ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు బయట పడలేరు. అందుకే ఈ వెబ్ సిరీస్ వరల్డ్ ఫేమస్ అయ్యింది. ఓటీటీ ఫిల్మ్ ది స్టోరీ టెల్లర్ కు గుడ్ రెస్పాన్స్ ఇప్పుడు ఈ వెబ్ సిరీస్‌ను అభిమానించే వారికి నెట్‌ఫ్లిక్స్ గుడ్ న్యూస్ చెప్పింది. రెండు సీజన్‌లను పలు సార్లు చూసిన ప్రేక్షకులు ఇంకా ఎప్పుడు మూడో సీజన్ ఎప్పుడు వస్తుందా అంటూ ఎదురు చూస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్ నుంచి మూడో సీజన్‌కి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చింది. 2025 జూన్ 27 నుంచి మూడో సీజన్‌ను స్ట్రీమింగ్ చేయబోతున్నారు.

## లాభాలు అందరికీ రావు



చిత్ర పరిశ్రమలో పరిస్థితిని ఉద్దేశించి నటుడు విశాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మిగిలిన పరిశ్రమలతో పోలిస్తే ఇక్కడ సక్సెస్ రేటు చాలా తక్కువ' అని అన్నారు. 'డబ్బు ఉన్న వాళ్లందరూ సినిమా చేయొచ్చని కాకపోతే లాభాలు అందరికీ వస్తాయనే నమ్మకం లేద'ని తెలిపారు. 'సినీ పరిశ్రమలో ఉండే పరిస్థితుల గురించి గతంలోనూ నేను మాట్లాడాను. అందరూ నన్ను విలన్‌లా చూశారు. ఒక సినిమా తెరకెక్కించాలంటే కనీసం రూ.కోటి నుంచి రూ.4 కోట్ల వరకూ ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. దయచేసి అదే డబ్బును మీ పిల్లల పేరు మీద పిక్స్‌డ్ డిపాజిట్ చేయండి. లేదంటే, భూమి కొనుగోలు చేయండి. ఇండిస్ట్రీలో పరిస్థితులు ఏమాత్రం బాగా లేవు. ఇలాంటి నిజాలను ఎవరూ బయటకు వచ్చి చెప్పరు. డబ్బు ఉన్న వాళ్లు ఎవరైనా సినిమాలు చేయొచ్చు. విజరు మాల్యా, అంబానీ కూడా సినిమాలు చేయొచ్చు. వారి వద్ద అంత డబ్బు ఉంది. కానీ వాళ్లెందుకు సినిమాలు నిర్మించడం లేదు. ఎందుకంటే సినీ పరిశ్రమలో సరైన లాభాలు ఉండవని వాళ్లకు తెలుసు' అని విశాల్ అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా దర్శక, నిర్మాతలు ఎంతో మారాలని, కథల ఎంపిక, వాటిని తీర్చిదిద్దే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని విశాల్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

## తండేల్ కోసం లాల్ సింగ్ చద్దా..!



తండేల్ సినిమాకు ప్రమోషనల్ బజ్ అదిరిపోయింది. సినిమాపై అంతా చాలా పాజిటివ్ వైబ్ తో ఉన్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందు మొండేటి డైరెక్షన్లో తెరకెక్కిన సినిమా తండేల్. ఫిబ్రవరి 7న రిలీజ్ అవుతున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సాంగ్స్ తోనే సూపర్ హైప్ వచ్చింది. తండేల్ సినిమాకు ప్రమోషనల్ బజ్ అదిరిపోయింది. సినిమాపై అంతా చాలా పాజిటివ్ వైబ్ తో ఉన్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారని తెలిసిందే. తండేల్ సినిమా తమిళ్ ట్రైలర్ రీసెంట్ గా కోలీవుడ్ స్టార్ హీరో కార్తి లాంచ్ చేశారు. సాయి పల్లవి వ్యక్తిత్వానికి ఫ్యాన్ అయిపోయా: చందూ మొండేటి ఇక తండేల్ హిందీ ట్రైలర్ ని మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ తో రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. నాగ చైతన్య, అమీర్ ఖాన్ తో ఆల్రెడీ లాల్ సింగ్ చద్దా సినిమా చేశాడు. ఆ సినిమా టైంలో ఇద్దరు చాలా క్లోజ్ అయినట్టు తెలుస్తుంది. అందుకే హిందీలో తండేల్ సినిమా కోసం అమీర్ సాయం తీసుకుంటున్నారు. అమీర్ ఖాన్ చేతుల మీదగా తండేల్ ట్రైలర్ రిలీజ్ కాబోతుంది. బాలీవుడ్ లో కూడా ఈ సినిమాను భారీగానే రిలీజ్ ప్లాన్ చేయబోతున్నారని తెలుస్తుంది. తెలుగు సినిమాలకు అక్కడ భారీ డిమాండ్ ఏర్పడింది. పుష్ప 2 తో మరోసారి తెలుగు సినిమాల పాన్ ఇండియా హంగామా ఏంటన్నది ప్రూవ్ చేసింది. ఇప్పుడు అదే దారిలో తండేల్ ని కూడా రిలీజ్ చేయబోతున్నారు. తండేల్ దేశభక్తితో కూడిన ప్రేమ కథగా వస్తుంది. సినిమా ట్రైలర్ చూస్తేనే సినిమా ఎప్పుడెప్పుడు చూసేయాలా అన్నంత వైబ్ తెచ్చింది. వరల్డ్ నెం.1 వెబ్ సిరీస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ సినిమాలో నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరు పోటా పోటీగా నటించినట్టు ఉన్నారు. తెర మీద వాళ్లిద్దరి నటనకు తగినట్టుగా తెర వెనక దేవి శ్రీ ప్రసాద్ అదరగొట్టే పని పెట్టుకున్నాడు. మొత్తానికి తండేల్ ఆల్బం చూస్తే డిఎస్పీ తిరిగి మళ్లీ ఫాంలోకి వచ్చినట్టుగా ఉంది. తండేల్ నాగ చైతన్య కెరీర్ లో హైయెస్ట్ బడ్జెట్ తో తెరకెక్కించారు. సినిమా అన్ని చోట్ల బిజినెస్ కూడా బాగానే చేసినట్టు తెలుస్తుంది. చూస్తుంటే తండేల్ రాజు బాక్సాఫీస్ పై విధ్వంసం సృష్టించేలానే ఉన్నాడు. తండేల్ ని నేషనల్ లెవెల్ లో ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారన్నది చూడాలి.

## చివరి సినిమా సునామీ బిజినెస్!




దళపతి విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' గా ఖరారైన సంగతి తెలిసిందే. విజయ్ ఎన్నికల బరిలోకి ముందు ఎలాంటి సినిమా చేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. అందుకు తగ్గట్టే విజయ్ ప్లాన్ చేసుకుని సీన్ లోకి దిగారు. హెచ్. వినోథ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటి వరకూ వినోద్ రాజకీయ నేపథ్యం గల సినిమాలు చేయలేదు. భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాలు మాత్రమే చేసారు. తొలిసారి పొలిటికల్ స్టోరీతో తమిళ ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. సాయి పల్లవి వ్యక్తిత్వానికి ఫ్యాన్ అయిపోయా: చందూ మొండేటి విజయ్ కు వైట్ అండ్ వైట్ కొత్తేం కాదు. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో కమర్శియల్ టచ్ ఇస్తూ కొన్ని సినిమాలు చేసారు. కానీ పరి పూర్ణ రాజకీయ నాయకుడిగా ఏ సినిమా చేయలేదు. తాజాగా పరిస్థితులు డిమాండ్ చేయడం చేయడంతో రాజకీయ నాయకుడిగా మారాల్సి వస్తోంది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెకొన్నాయి. అందుకు తగ్గట్టే సినిమాపై పెద్ద ఎత్తున బిజినెస్ జరుగుతోందని సమాచారం. ఇప్పటికే ఓవర్సీస్ రైట్స్ 75 కోట్లకు అమ్మడు అయినట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. వరల్డ్ నెం.1 వెబ్ సిరీస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ సినిమా మొత్తంగా 400 కోట్ల వరకూ బిజినెస్ చేస్తుందని అంచనా వేస్తున్నారు. విజయ్ గత సినిమా 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' తెలుగులో ఫెయిలైనా వరల్డ్ వైడ్ గా 450 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అంతకు ముందు రిలీజ్ అయిన 'లియో' టాలీవుడ్ లో యావరేజ్ గా ఆడిన ఫుల్ రన్ లో ఆ సినిమా 600 కోట్లుకు పైగా రాబట్టింది. అంతకు ముందు రిలీజ్ అయిన బీస్ట్, బిగిల్, మాస్టర్ , సర్కార్, మెర్సల్ అన్ని బ్లాక్ బస్టర్లే. 'వారిసు' కూడా 300 కోట్లకు పైగా రాబట్టింది.

## సాయి పల్లవి వ్యక్తిత్వానికి ఫ్యాన్ అయిపోయా



స్టార్ హీరోయిన్ తో సినిమా అంటే ఆమె కోసం రెమ్యూనరేషన్ పరంగానే కాదు, మిగిలిన రూపాల్లో కూడా ఖర్చు చాలా ఎక్కువ అవుతుంటుంది. ఆ హీరోయిన్ ఎక్కడికి వెళ్లినా వెంట ఓ ఐదాగురు స్టాఫ్ ను మెయిన్‌టెయిన్ చేస్తూ ఉంటుంది. మేకప్ కోసం మళ్లీ స్పెషల్ గా మరో టీమ్. దానికి తోడు ఓ కారవాన్ కావాలి. వేరే లొకేషన్ లో షూటింగ్ అన్నప్పుడు ఆమెతో పాటూ తన స్టాఫ్ కు కూడా బిజినెస్ క్లాస్‌లో ఫ్లైట్ టికెట్స్ బుక్ చేయడం దగ్గర నుంచి స్టార్ హోటల్స్ ను కూడా వారి కోసం ఏర్పాటు చేయాలి. హీరోయిన్లంతా ఇంతే ఉంటారని కాదు కానీ చాలా మంది మాత్రం ఇంతే ఉంటారు. వాళ్లు ఏ ప్రదేశంలో ఉన్నా ఈ హడావుడి కచ్చితంగా కావాల్సిందే. %యాశ్రీంశీ =ఝుం% - వరల్డ్ నెం.1 వెబ్ సిరీస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ అయితే సాయి పల్లవి ఈ లిస్ట్ లో లేకపోవడమే కాదు. ఆమె ఎంత సింపుల్ గా ఉంటుందో తెలిస్తే అందరూ ఆశ్చర్యపోతారంటున్నాడు తండేల్ సినిమా డైరెక్టర్ చందూ మొండేటి. ఈ రోజుల్లో సాయి పల్లవి లాగా మరో హీరోయిన్ ఉండలేదని, వేరే హీరోయిన్ల లాగా తనతో పాటూ స్టాఫ్ ఎవరూ ఉండరని, ఆమె ఒక్కటే షూటింగ్‌కు వచ్చేస్తుంటుందని తెలిపాడు. అంతే కాదు షూటింగ్ లో కూడా మేకప్ కు చాలా దూరంగా ఉంటుందని, సన్ స్క్రీన్ ఒకటి రాసుకుని సీన్ చేసేస్తుందని, షూటింగ్ టైమ్ లో ఎలాంటి ఇబ్బందులెదురైనా వాటిని చాలా ఓపికతో ఎదుర్కొంటుందని వెల్లడించాడు చందూ. తండేల్ సినిమాలో సముద్రంలో రిస్కీ సీన్స్ తీసినప్పుడు కూడా ఎవరి హెల్ప్ లేకుండా తన పని తానే చేసుకుందని చందూ తెలిపాడు.

# క్రీడలు





## ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలు లేనట్లే..?




పాకిస్తాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలను రద్దు చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) అధికారికంగా ధృవీకరించకున్నా.. ఐసిసి అధికారి ఒకరు గురువారం మాట్లాడుతూ.. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలు, కెప్టెన్ల ఫొటో షూట్ కార్యక్రమాలు రద్దయినట్లు స్పష్టం చేశారు. 2008 తర్వాత పాకిస్తాన్ గడ్డపై భారత కెప్టెన్ అడుగుపెడతాడా? లేదా అనే సందేహాలకు సమాధానం దొరికినట్లేనని ఆ అధికారి తెలిపారు. 2011లోనే చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయని, ఆ తర్వాత ఏ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఈ వేడుకలు జరగని కారణంగా ఈసారి జరగడం కష్టమేనని ఆ అధికారి తెలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ జరిగే పాకిస్తాన్ క్రికెట్ పిచ్‌లు ఇంకా సిద్ధం కాలేదనే వాదనలను పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) ఖండించింది. టోర్నీ ప్రారంభం నాటికి అన్ని మైదానాలను సిద్ధం చేస్తామని స్పష్టం చేసింది.

## టీమిండియా భవిష్యత్తు వాళ్లిద్దరే!



ప్రపంచ క్రికెట్‌లో లెజెండ్స్ పుడుతూనే ఉంటారు. ఒక్కో జనరేషన్ లో ఒక్కో ఆటగాడు ప్రపంచ క్రికెట్ని శాసిస్తుంటాడు. ప్రస్తుతం టీమిండియాలో కొనసాగుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అనంతరం ఎవరని ప్రశ్నిస్తే సమాధానం లేదు. అంతలా ఈ స్టార్ ఆటగాళ్లు ప్రభావితం చూపారు. సచిన్, సెహ్వాగ్, ద్రవిడ్ , గంగూలీ అనంతరం ధోనీ వచ్చాడు. ధోనీ ఒక్కడే దశాబ్దకాలంగా జట్టును నడిపించాడు. ధోనీ అనంతరం విరాట్, కోహ్లీ, రోహిత్ శర్మ టీమిండియా బాధ్యతను నెత్తినేసుకుని సక్సెస్ ఫుల్ గా ఇక్కడివరకు తీసుకొచ్చారు. అయితే రోహిత్, కోహ్లీ శకం చివరి దశకు చేరింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టి20లకు వీడ్కోలు పలికారు. త్వరలో టెస్టులకు కూడా గుడ్ బై చెప్పనున్నారు. ఫిట్నెస్ సరిగా ఉంటే నెక్ట్ వన్డే ప్రపంచ కప్ వరకు ఆడే పరిస్థితి ఉంది. మరి ఆ తరువాత జట్టు బాధ్యతలను తీసుకునేదెవరు అన్న ప్రశ్నపై టీమిండియా దిగ్గజాలు యశస్వి జైస్వాల్, శుబ్ మన్ గిల్ పేర్లను సూచిస్తున్నారు. స్టార్ స్పోర్ట్స్ షో డీప్ పాయింట్‌లో పాల్గొన్న సంజయ్ మంజ్రేకర్ మరియు సంజయ్ బంగర్‌లు టీమిండియా భవిష్యత్తుపై చర్చించారు. ఈ క్రమంలో వారిద్దరూ జైస్వాల్, గిల్ లను రోహిత్, కోహ్లీతో పోల్చారు. భవిష్యత్తులో టీమిండియాను నడిపించేది వీరిద్దరేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.గిల్, యశస్వి టాప్ ఆర్డర్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తారు. వీళ్లిద్దరు మైదానంలో కుదురుకుంటే ఎక్కువ పరుగులు సాధించే అవకాశం లభిస్తుంది. జైస్వాల్, గిల్ ఇద్దరూ తమ అంతర్జాతీయ కెరీర్‌ను అద్భుతంగా ముందుకు నడిపిస్తున్నారు. అయితే యశస్వి జైస్వాల్ ఇంకా వన్డేల్లో అరంగేట్రం చేయలేదు. ఇప్పటివరకు యశస్వి 23 టి20 మ్యాచ్‌ల్లో 723 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతని కథలో ఒక సెంచరీ మరియు 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. యశస్వి 2023లో టెస్ట్ అరంగేట్రం చేసి19 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 4 సెంచరీలతో సహా 1798 పరుగులు చేశాడు.

## ఫ్యాన్స్‌లో జోష్ నింపిన కోహ్లీ



అభిమానులను హుషారుపరచడంలో భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ప్రత్యేకతే వేరు.. కేవలం తన బ్యాటింగ్ తోనే కాదు తన మాటలతోనూ కోహ్లీ వారిలో జోష్ నింపుతుంటాడు. తాజాగా రంజీ మ్యాచ్ ఆడుతున్న కోహ్లీని చూసేందుకు 15వేల మందికి పైగా ఫ్యాన్స్ అరుణ్ జైట్లీ స్టేడియానికి పోటెత్తారు. కోహ్లీ నామస్మరణతో స్టేడియం హోరెత్తిపోయింది. తనపై చూపించిన అభిమానానికి విరాట్ సైతం ముగ్ధుడైపోయాడు. వారికి కృతజ్ఞతలు చెబుతూ జోష్ నింపాడు. ఓవర్ల మధ్యలో ప్రతీ స్టాండ్ వైపు చూస్తూ వారిని ఎంటర్ టైన్ చేస్తూనే ఉన్నాడు. కొన్ని స్టాండ్స్ లో ఫ్యాన్స్ అరవకపోతే వారిని టీజ్ చేశాడు. ఏం తిని రాలేదా అంటూ వారిని సరదాగా రెచ్చగొట్టాడు. దీంతో స్టాండ్స్ లో ప్రేక్షకులు పోటాపోటీగా ఢిల్లీ టీమ్ కు, కోహ్లీకి ఛీర్స్ చెబుతూనే ఉన్నారు. ఒకమాటలో చెప్పాలంటే స్టాండ్స్ మధ్య అరుపుల పోటీ ఉండేలా కోహ్లీ వారిని ఎంకరేజ్ చేశాడు. దాదాపు 13 ఏళ్ళ తర్వాత కోహ్లీ దేశవాళీ క్రికెట్ లోకి రీఎంట్రీ ఇచ్చాడు. జాతీయ జట్టు మ్యాచ్ లు లేనప్పుడు ప్రతీ ప్లేయర్ దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ చెప్పడంతో పలువురు స్టార్ క్రికెటర్లతో పాటు విరాట్ కూడా బరిలోకి దిగాడు. ఢిల్లీ తరపున రంజీ మ్యాచ్ ఆడేందుకు నిర్ణయించుకోవడంతో ఫ్యాన్స్ అతని ఆటను చూసేందుకు స్టేడియానికి పోటెత్తారు. తెల్లవారుఝామున 3 గంటల నుంచే అరుణ్ జైట్లీ స్టేడియం దగ్గర బారులు తీరారు. ఒకదశలో తొక్కిసలాట కూడా చోటు చేసుకుంది. ఫ్యాన్స్ కు ఫ్రీ ఎంట్రీ ఇవ్వడం, కోహ్లీ ఆడుతుండడంతో స్టేడియం హౌస్ ఫుల్ అయిపోయింది. మ్యాచ్ జరుగుతున్నంత సేపూ కోహ్లీ, ఆర్సీబీ అంటూ స్లోగన్స్ వినబడుతూనే ఉన్నాయి. తొలిరోజు రైల్వేస్ బ్యాటింగ్ కావడంతో కోహ్లీ ఫీల్డింగ్ కే పరిమితమయ్యాడు. ఢిల్లీ బౌలర్ల ధాటికి రైల్వేస్ 241 పరుగులకు ఆలౌటవగా.. తొలిరోజు ఆట ముగిసే సమయానికి ఢిల్లీ వికెట్ కోల్పోయి 41 పరుగులు చేసింది. కోహ్లీ వన్ డౌన్ వస్తాడని చాలా మంది అనుకున్నారు. కానీ టెస్టుల్లో విరాట్ నాలుగో స్థానంలో ఆడుతుండడంతో మరో వికెట్ పడితే తప్ప అతను బ్యాటింగ్ కు రాలేడు. దీంతో శుక్రవారం కూడా ఫ్యాన్స్ మరింత ఎక్కువ మంది మ్యాచ్ ను చూసేందుకు వచ్చే అవక్షాశాలున్నాయి.

## ఐపీఎల్ లో బెస్ట్ ఓపెనింగ్ జోడీలు




ఐపీఎల్‌కి సమయం దగ్గరపడుతోంది. అన్ని జట్ల తమ ఓపెనింగ్ జోడిపై దృష్టి పెట్టాయి. కొన్ని ఫ్రాంచైజీలు కొత్తవారిని ఓపెనింగ్ కు పంపాలని నిర్ణయించగా, స్టార్ ఫ్రాంచైజీలు మాత్రం సీనియర్లతోనే ఇన్నింగ్స్ ప్రారంబించాలనుకుంటున్నారు. కాగా వచ్చే సీజన్లో అత్యంత ప్రమాదకరమైన ఓపెనర్ల గురించి తెలుసుకుందాం. ధనాధన్ లీగ్ ఐపీఎల్ లో బ్యాటర్లదే ఆధిపత్యం కనిపిస్తుంది. బౌలర్లు ఎన్ని ప్రయోగాలు చేసినా బ్యాటర్లు మాత్రం బౌండరీల వర్షం కురిపిస్తుంటారు. పవర్ ప్లేలో బ్యాటర్ల విధ్వంసానికి బౌలర్లు చేతులెత్తేయాల్సిందే. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనింగ్ జోడీ ఐపీఎల్ లోనే బెస్ట్ ఓపెనింగ్ జోడిగా భావిస్తారు. ట్రావిస్ హెడ్ ,అభిషేక్ శర్మ కలిసి ఇన్నింగ్స్ ప్రారంభిస్తే భారీ ఆరంభం లభిస్తుంది. గతంలో వీరిద్దరూ ఎన్నోసార్లు బలమైన ఆరంభాన్ని అందించారు. ఓపెనర్లుగా ఎన్నో రికార్డులను బద్దలు కొట్టారు. వచ్చే సీజన్ కోసం ఫ్రాంచైజీ ఈ ఓపెనర్లిద్దరినీ నిలుపుకుంది. మరోసారి ఈ జంట ఓపెనింగ్ కు దిగనుంది. వేలానికి ముందు తమ ఓపెనింగ్ జోడీని నిలబెట్టుకున్న జట్లలో రాజస్థాన్ రాయల్స్ కూడా ఉంది. యశస్వి జైస్వాల్ ,సంజు శాంసన్ రూపంలో ఆర్‌ఆర్ కు బలమైన ఓపెనర్లున్నారు. వచ్చే సీజన్లోనూ ఈ ఇద్దరు జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. యశస్వి జైస్వాల్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. సంజు టి20 స్పెషలిస్టుగా రాణిస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో విరాట్ కోహ్లీ వంటి ప్రమాదకరమైన మరియు అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్ ఉన్నాడు, విరాట్ ఓపెనర్ గా ఎలాంటి బౌలర్‌నైనా ఈజీగా ఎదుర్కొంటాడు. ఇప్పుడు ఆర్సీబీ ఫిల్ సాల్ట్‌ను కూడా కొనుగోలు చేసింది. విరాట్ మరియు ఫిల్ సాల్ట్ జంట రాబోయే సీజన్‌లో అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీలలో ఒకటిగా కనిపిస్తుంది. ఎందుకంటే ఈ ఇద్దరు ఆటగాళ్లు టి20 ఫార్మెట్లో అద్భుత రికార్డుల్ని నమోదు చేశారు.

## ఈ రోజు ముగిస్తారా?



భారత్-ఇంగ్లండ్ మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 3 మ్యాచ్‌లు జరిగాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ టీమిండియా విజయం సాధించింది. కాగామూ డో మ్యాచ్‌లో పునరాగమనం చేసిన ఇంగ్లండ్ 26 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ సిరీస్‌లో టీమిండియా 2-1 ఆధిక్యంలో ఉంది. అయితే మూడో టీ20లో ఆటగాళ్ళ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. అయితే ఈరోజు జరగబోయే నాలుగో టీ20 కోసం భారత్ జట్టులో మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భారత్- ఇంగ్లండ్ జట్ల మధ్య పోరు జరగనుంది. ఇరు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగుతుండగా నేడు నాలుగో టీ20 మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లో టీమిండియా 2-1తో ముందంజలో ఉంది. మ్యాచ్‌లో టాస్ సాయంత్రం 6.30 గంటలకు, మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి, రెండో టీ20లో టీమిండియా విజయం సాధించింది. మూడో టీ20లో ఇంగ్లండ్ విజయం సాధించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈరోజు జరిగే మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ జట్టు సిరీస్ గెలవాలనే సంకల్పంతో రంగంలోకి దిగనుంది. అయితే పుణెలో టీమిండియాకు విజయం అంత సులువు కాదని గణంకాలు చెబుతున్నాయి. పుణెలోని ఈ గడ్డపై భారత జట్టు రికార్డు మిశ్రమంగా ఉంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భారత్ ఇప్పటివరకు నాలుగు టీ20 మ్యాచ్‌లు ఆడింది. ఈ సమయంలో భారత జట్టు రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, రెండు మ్యాచ్‌ల్లో ఓటమిని చవిచూసింది. ఈరోజు జరగబోయే మ్యాచ్‌లో భారత్- ఇంగ్లాండ్ మధ్య గట్టి పోటీ ఉండేలా కనిపిస్తోంది. పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం పిచ్ స్పిన్నర్లకు సహాయకరంగా ఉంటుంది. ఇక్కడ మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు మంచి టర్న్ పొందే అవకాశాలు ఉన్నాయి. మైదానం చిన్నగా ఉంటుంది కాబట్టి ఇక్కడ సిక్సర్లు, ఫోర్లు కొట్టడం అంత కష్టంగా ఉండకపోవచ్చు. అయితే ఇక్కడ మంచు ప్రభావం ఉండటంతో టాస్ గెలిచిన జట్టు ముందుగా బౌలింగ్ చేసే అవకాశం ఉంది. యువ ఫినిషర్ రింకూ సింగ్ ఫిట్‌గా మారడం భారత్‌కు శుభవార్త. రింకూ ఈరోజు జరిగే మ్యాచ్‌లో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

# సమస్యలతో ముసురుకున్న మణికొండ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 31 జనవరి 2025** మణికొండ మునిసిపాలిటీలో పరిధిలో నివసించే ప్రజలు పలు సమస్యలతో బాధపడచున్నారని, ముఖ్యముగా ట్రాఫిక్ సమస్య, మరమ్మత్తులు లేని రహదారులు, త్రాగునీటి సమస్య తీవ్రత, మురుగు నీరు పారుదల విషయాలు కాగా పుప్పలగూడ గ్రామ పరిధిలో అంబేద్కర్ భవనం నిర్మించడానికి గతంలో 49 లక్షలు మంజూరు కాగా, ఆ నిధులు ఎటుమళ్లినవో తెలుపకుండా ధాటవేయడం మునిసిపల్ అధికారులకే చెల్లుబాటు కాగా, తాత ముత్తాతల నుండి స్మశాన వాటికకు వెళ్ళడానికి దారి ఉండగా అట్టి దారినీ మూసివేయడం జరిగినదని ప్రజలు గగ్గోలు పెడుతున్నాను పట్టించుకొకపోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి ప్రత్యక్ష సాక్ష్యం కాగా ఈ విషయాలపై బీ.ఆర్.ఎస్ పార్టీ తరపున పలు దఫాలుగా అధికారులను కలసి వినతి పత్రాలు అందజేయడం జరిగినదని మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, ముఖ్య నాయకుల బృందం సి.డి.ఏం.ఏ కార్యాలయంలో గల మణికొండ మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ ను మర్యాపూర్వకంగా కలసి అన్ని విషయాలు వివరంగా చెప్పడం జరిగినది.

# రిజర్వాయర్ లను వాడుకలోకి తీసుకురావాలి.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 31 జనవరి 2025** మణికొండ పరిధి లోని అలకాపురి రోడ్డు నంబర్ 4లో గల మునిసిపల్ స్పోర్ట్స్ పార్క్ లో జలమండలి 2.5 ఏం.ఎల్.డి, కృష్ణారెడ్డి కాలనీ లోని రిజర్వాయర్ లు పూర్తి అయినను వాడుక లోకి రానందు వలన స్థానిక ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు, రానున్న వేసవి కాలంలో ఇంకా చాలా చాలా ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఉన్నది మరియు నెమలి నగర్ లో రిజర్వాయర్ కట్టడానికి స్థల సేకరణ జరిగినను అధికారుల అశ్రద్ధ వలన కట్టడం మొదలు కాలేదని, సదరు అధికారులు అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని స్పందించి వెంటనే రిజర్వాయర్ నుంచి మంచి నీటి సరఫరా చేసి ప్రజలకు మేలు చేయాలని, ఈ విషయంలో గతంలో జలమండలి ఖైరతాబాద్ అధికారులను కలసి వినతి పత్రం కూడా అందజేయడం జరిగినదని, సదరు అధికారులు ఇట్లాగే సమస్యను సాగదేస్తే ప్రజల మద్దతుతో ధర్నా కార్యక్రమం చేపట్టగలమని బీ.ఆర్.ఎస్ పార్టీ తరపున అందరు కలసి కట్టుగా డిమాండ్ చేయడం జరిగినదనీ మణికొండ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమిధి నరేందర్ లు తెలిపినారు.

# తూప్రాన్ లో గద్దర్ 77వ జయంతి వేడుకలు.



**గజ్వేల్ నియోజకవర్గం జనవరి, 31. ప్రాజబలం ప్రతినిధి.** మెదక్ జిల్లా తూప్రాన్ ముద్దు బిడ్డ ప్రపంచ ఖ్యాతి పొంది అమరుడైన మహానేత గుమ్మడి విఠల్ రావు (గద్దర్) 77వ జయంతి వేడుకలు జనవరి 31 శుక్రవారం ఉదయం తూప్రాన్ బస్టాండ్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. గద్దర్ అమర్ హై అంటూ నినదిస్తూ ఆయన సేవలను గుర్తు చేశారు. గద్దర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె శ్రీనివాస్ రావు,చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్,స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు సాయి సమ్మర్, సామల అశోక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పర్శ నర్సింగ్ రావు, ఏర్పుల రాము, బల్ రాజు, ప్రవీణ్ కుమార్, చిట్టిమిల్ల అనిల్ కుమార్, సత్తయ్య, రాములు, జీడిపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 31 జనవరి 2025** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా మణికొండలోని బీరప్ప మందిరంలో మరియు లక్ష్మీదేవి అమ్మవారి గుడిలో కుంకుమార్చన, హెూమం ఘనంగా జరుప బడిందనీ, ఇట్టి విశిష్ట కార్యక్రమానికి 200 మందికి పైగా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొని వాసవి మాత పారాయణం చేయడం కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ మణికొండ అధ్యక్షులు వంగవీటి వంశీకృష్ణ, కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి గుంటూరు శిరీష, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ వాడకట్టు ఈశ్వర్ ప్రసాద్, డిస్టిక్ ఇంచార్జ్ కలగర్ల నిరీష, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగరాజు కాచం, ప్రాజెక్ట్ చైర్మన్ కిరణ్ కుమార్, డిస్టిక్ కోశాధికారి గంగిశెట్టి నవీన్ కుమార్, ఈ.సీ సభ్యులు, ఆర్య వైశ్య అధికారులు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పుప్పాలగూడ అధ్యక్షుడు వేణుమాధవ్, స్రవంతి, శ్రీధర్ బొడ్డు, క్లబ్ సభ్యులందరు పాల్గొని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కృపకు పాత్రులై విశిష్ట పూజలను విజయవంతం చేశారు.



# వి.ఆర్.4 ట్రస్టు సేవలకు ముగింపు.

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 31 జనవరి 2025** వి.ఆర్.4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మణికొండ గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమయం తత్ ప్రశ్చియాత్ పదవ తరగతి చదివే విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించడం సందర్భంగా మున్ ముందు విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ పరుస్తూ ఫిబ్రవరి 1 నుండి ఇట్టి కార్యక్రమం గవర్నమెంట్ ఆదీనంలో ఏర్పాట్లు చేస్తున్నారని, కావున ముమ్ముందు విద్యార్థుల అవసరాన్ని బట్టి ట్రస్టు సేవలను ఉపయోగించు కొంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ ధన్యవాద ప్రస్తావనములో తెలిపినారు, ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుడు శివరాం, కుమార్, ట్రస్ట్ కోశాధికారి దిలీప్ కక్కడ్, బోడ్డు శ్రీధర్, రంగా చారి, ప్రదీప్ కుమార్ వెంకటేశ్ తది తరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బద్నామ్ చేస్తే ఊరుకోము

## గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఏమీ చేయలేదు

## ఆర్టీఏ డైరెక్టర్ అంకతి శ్రీనివాస్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 31 :** తప్పుడు ఆరోపణలతో కాంగ్రెస్ సర్కార్ ను బద్నామ్ చేస్తే చూస్తూ ఊరుకోబోమని,గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఏమీ చేయలేదని ఆర్టీఏ డైరెక్టర్ అంకతి శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ నాయకుల మతిస్థిమితం లేని మాటలను ఖండిస్తున్నామన్నారు. అసంబద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిగ్గుమాలిన చర్యలకు పూను కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలనలో ఉండీ పేద ప్రజలకు కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదని మండిపడ్డారు.డబుల్ బెడ్ రూం,దళితులకు మూడెకరాలు భూమి ఎక్కడ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.దళితున్ని సీఎం చేస్తానని మాట తప్పింది బీఆర్ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. చేప్పూపోతే బీఆర్ఎస్ పార్టీ హామీల పార్టీ తప్ప హామీలు అమలు చేసే పార్టీ కాదని గ్రహించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అధికారాన్ని ఇచ్చారన్నారు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజలకే వినియోగిస్తూ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలతో పాటు గత ప్రభుత్వం చేయలేని ఎన్నో కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.మంచిర్యాల నియోజకవర్గంలో ప్రజల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజలకు కలగా మారిన మాతాశిశు ఆసుపత్రి, జనరల్ ఆసుపత్రి,లక్షెట్టిపేట గవర్నమెంట్ స్కూల్,దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లాంటివి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ,ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి చేయలేని కార్యక్రమాలు ఒకే సంవత్సరం లోనే చేశామని,ఇంకా చేస్తామని,ప్రజలెవరూ కూడా బీఆర్ఎస్ నాయకుల 420 మాటలు నమ్మకూడదన్నారు.వారికి తగిన బుద్ధి చెబుతూనే ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్,పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్,మండల అధ్యక్షుడు పింగళి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు,తోట రవి,సూరం చంద్రమౌళి, మడిపెల్లి స్వామి,అమీర్,హాజీ, సయ్యద్ షాహిద్ అలీ,రాజు,గోపతి రమేష్,ఉత్తూరి రవీందర్,ప్రశాంత్, వార్డ్ అధ్యక్షుడు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా తుంగపిండి రాజలింగు

## బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్






**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 31 :** మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా తుంగపిండి రాజలింగు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు వనపర్తి మున్సిపాలిటీకి బదిలీ చేయగా రామగుండం కార్పొరేషన్ లో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న తుంగపిండి రాజలింగును మందమర్రికి బదిలీ చేయగా శనివారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కమిషనర్ రాజలింగుకు పూలబొకే అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ మిట్టపల్లి సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. సందీప్, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు ఏ. రాణి, డి. లక్ష్మీ రాజు, బంగారు శ్రీనివాస్, ఏ. రాజేందర్, జూనియర్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీజీటీఏ)డైరీ ఆవిష్కరణ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 31 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టిజిసిజిటిఏ)2025 సంవత్సరాల డైరీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ మహాత్మా శుక్రవారం అవిష్కరి%శ%చారు.కార్యక్రమం లో అసోసియేషన్ జోనల్ సెక్రటరీ జాడి శంకరయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తన్నీరు సురేష్ సభ్యులు డాక్టర్.తిరుపతి, డాక్టర్ సంతోష్ ప్రేమలత, నాగేశ్వర్ పాల్గోన్నారు.ఈ సందర్భంగా జాడి శంకరయ్య, సురేష్ లు మాట్లాడుతూ... రాష్ట్ర సెక్రటరీ డా.కడారు సురేందర్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కళాశాలల అభివృద్ధికి టిజిసిజిటిఏ కృషి చేస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల క్షేమానికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందుతున్నాయని పేర్కోన్నారు.

# మాస్టర్ చెఫ్ పోటీలో యువ చెఫ్ లు గా నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్



**ఖమ్మం ప్రతినిధి జనవరి 31 (ప్రజాబలం)** ఖమ్మం నారాయణ ఇంగ్లీష్ మీడియం జమ్మిబండ స్కూల్ లో 1నుండి 5 తరగతుల విద్యార్థులు తమ కుకింగ్ సృజనాత్మకతను ఉత్కంఠ భరితమైన మాస్టర్ చెఫ్ పోటీలో ప్రదర్శించారు . అక్కడ వారు వివిధ రకాల నిప్పులేని వంటకాలను తయారు చేశారు . విద్యార్థుల నుండి ఉత్సాహంగా పాల్గొనడం మరియు తల్లిదండ్రుల నుండి అపారమైన మద్దతుతో ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది ఈ పోటీ యువ మనస్సులలో సృజనాత్మకత ఆవిష్కరణ మరియు ఆరోగ్యకరమైన ఆహారం పట్ల ప్రేమను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది . పోషక విలువలు , వాడే పదార్థాలను వివరిస్తూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో తమ వంటకాలను ప్రదర్శించారు .




వారి ప్రయత్నాన్ని న్యాయనిర్ణేత చెఫ్ మనోజ్ మరియు ప్రేక్షకులు ప్రశంసించారు . ఈ సందర్భంగా ఏజీఎం రాంకీ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసి వారికి అవసరమైన జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని వివరించారు ఆర్ఐ క్రాంతి ప్రిన్సిపల్ రేఖ కోఆర్డినేటర్ వినోద , ఏఓ నరసింహారావు కూడా యువ చెఫ్‌ల ఉత్సాహాన్ని అంకితభావాన్ని అభినందించారు . పిల్లలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మార్గదర్శకత్వం మరియు మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ప్రత్యేకమైంది . ఈ పోటీ విద్యార్థుల కుకింగ్ నైపుణ్యాలను మెరుగుపర్చడమే కాకుండా వారి ఆత్మవిశ్వాసం మరియు ప్రదర్శన సామర్థ్యాలను కూడా పెంచింది . భవిష్యత్తులో ఇలాంటి ఇంటరాక్టివ్ మరియు నైపుణ్యాన్ని పెంచే ఈవెంట్‌లను నిర్వహించేందుకు పాఠశాల మరింత ఎదురుచూస్తోందని తెలిపారు

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 31 :** బాలికల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. శుక్రవారం బేటి బచావో – భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి, ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. బాలికలు, మహిళల సంక్షేమం కోసం న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏదైనా సలహా కోసం డిఎల్ఎస్ఏ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100 లో సంప్రదించాలని తెలిపారు. ప్రతి ఆడపిల్ల సమాజంలో భద్రతాయుతమైన జీవనాన్ని గడిపే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం జిల్లా మహిళా, సంక్షేమ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,ఆపత్కర పరిస్థితిల్లో బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని తెలిపారు. పిల్లల రక్షణ కొరకు పోక్సో చట్టం ద్వారా బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని,బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త సౌజన్య, డిస్ట్రిక్ట్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మహమ్మద్ సందాని,మహిళా సాధికారత కేంద్రం,ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక,పాఠశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ జయంతి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 31:** అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు మరియు వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కలం, గళం ద్వారా పోరాడిన మహా గాయకుడు గద్దర్ అని తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెలకొనియాడారు.

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా తరపున శుక్రవారం, "మహా బోధి" విద్యాలయం, భూదేవి నగర్, వెంకటాపురం, అల్వాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలకు తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల, ముఖ్యంగా దళితులు మరియు వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కలం, గళం ద్వారా పోరాడిన మహా గాయకుడు గద్దర్ అన్నారు. తెలంగాణరాష్ట్ర సాధనలో ముందుండి పోరాడిరాష్ట్ర సాధనలో తన వంతు కృషి చేసారని, ప్రేరేపిత పాటలను రచించి పాడి ప్రజలలో చైతన్యం నింపారని ఛైర్మన్ అన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా లోని అల్వాల్ లో గద్దర్ స్థాపించిన మహా బోధి పాఠశాలలో గద్దర్ జయంతి వేడులకు నిర్వహించడం చాలా అనందంగా ఉందన్నారు. ఛైర్మన్ గద్దర్ పాటలను పాడి అందరిని ఉత్తేజపరిచారు.



అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గద్దర్ రచించిన పాటలు పాడి గద్దర్ జయంతి వేడుకలను విజయవంతంగా పూర్తి చేసారు. ఈ వేడుకలలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సహాంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమునికి పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం వారు ఎంతగానో సహాకరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఎంతో ఆకర్షనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి గద్దర్ సతీమణి విమల, కుమారుడు సత్యం హాజరై గద్దర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా జనవరి 31 :** లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్లు,నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 20వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వార్డుల నుంచి ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని,బయో మైనింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 10 లక్షల రూపాయల నిధులతో కంపోస్ట్ షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ సమన్వయంతో వార్డులలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని,తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా నిల్వచేసి అందించేలా వివరించాలని తెలిపారు. అన్ని వార్డులలో నిరంతరాయంగా ప్రతిరోజు త్రాగునీటి సరఫరా జరిగేలా పర్యవేక్షించాలని, వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, సరైన అనుమతులు లేని నిర్మాణాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని,సరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10 రోజులలోగా రియలెస్టిక్ బడ్జెట్ తయారుచేసి నివేదిక సమర్పించాలని,మున్సిపల్ పరిధిలో అంతర్గత రహదారులు,మురుగు కాలువల నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య వాహనాలను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన ప్రాంతాలలో నూతన వాహనాల కొనుగోలు కొరకు తీసుకోవలసిన చర్యలపై నివేదిక అందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పొలంలోకి దూసుకెళ్లిన బస్సు

## మెరుగైన వైద్యం అందించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి -31 (ప్రజాబలం ప్రతినిధి)** కామరెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గోరంటాల బ్రిడ్జి మూల వద్దకు రాగానే బ్రేకులు ఫెయిల్ అయి ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరిసిల్లకి వస్తుండగా,గోరంటాల బ్రిడ్జి మూలం వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు కాగా, సిరిసిల్ల లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి( జీజీహెచ్) కు తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ హఠాపుడిగా ఆసుపత్రికి చేరుకుని,క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల జిల్లా ,జనవరి- 31 (ప్రజాబలం ప్రతినిధి) పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాలు సిద్ధం చేసే గది,వండే విధానాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారో ఆరా తీశారు. కూరగాయలు పప్పు, కోడిగుడ్లు సిద్ధం చేస్తుండగా,నాణ్యతను తనిఖీ చేశారు. ఈ రోజు ఎందరు విద్యార్థులు, టీచర్లు హాజరయ్యారో ఆరా తీయగా,మొత్తం 84 మంది విద్యార్థులు, అందరూ టీచర్లు వచ్చారని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తీసుకెళ్లారు.

విద్యార్థులకు బోధన

స్కూల్ లోని 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ పాఠాలు బోధించారు. విద్యార్థులకు మ్యాథ్స్ ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను ఉత్తేజ పరిచారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా వివరించాలని పేర్కొన్నారు.

# పెనుగొండ లో సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

పెనుగొండ పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. ముఖ్యమంత్రి కి మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు స్వాగతం పలికారు..

# ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీ కేసులు త్వరగా పరిష్కరించాలి

## ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 31:** అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను మానవీయ కోణంగా ఆలోచించి ఒత్తిడులకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా చట్టపరమైన న్యాయం అందించే దిశగా జిల్లాయంత్రాంగం కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య కోరారు.

శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ వెంకటయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) %-% పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ %-% పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతి ని ఛైర్మన్ అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్లో ఉంచరాదని ఆయన సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను ఈ సందర్భంగా ఛైర్మన్ కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి పోలీసులు, ఇతర శాఖలు అండగా నిలవాలని ఛైర్మన్ స్పష్టం చేశారు.

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ మానిటరింగ్ కమిటీకి అధ్యక్షత వహించిన మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం మాట్లాడుతూ కమీషన్ అందించిన సూచనలు పాటిస్తూ, సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీకి సంబంధించిన భూసమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను 15 పని దినాలలో అందజేయాలని ఆర్డిఓలను, తహసీల్దార్లను ఆదేశించారు.

అనంతరం ప్రజలు అందించిన వినతులను ఛైర్మన్ స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపిలు కోటిరెడ్డి, పద్మజారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఏస్సి,ఏస్టి కమీటీ మెంబర్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంట్రప్రెన్యూర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 31:** అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎమ్ ఈ, డి ఎఫ్ ఓ వారి సహకారంతో ఈరోజు దమ్మైగూడ రాజీవ గృహ కల్పన కాలనీ యందు

ఎంట్రప్రెన్యూర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్ అంటే వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమం, వ్యవస్థాపకతకు సంబంధించిన అవగాహనను పెంచడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇందులో 100 మంది మహిళలు పైగా పాల్గొని జయప్రదం చేసారు.

ఎంఎస్సీ డి ఎఫ్ ఓ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ జిల్లా డిఐసి నుండి అసిస్టెంట్ డైరెక్టర్ కె.రఘునాథ్ లీడ్ బ్యాంకు మేనేజర్ సి.శివప్రసాద్ మోటివేషనల్ స్పీకర్ మరియు అభయ అధ్యక్షురాలు ధీరం ఉష , అభయసెక్రెటరీ సుచిత్ర రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అలివేణి, పి ఆర్ డైరెక్టర్ భాను, కౌన్సిలర్ హేమ తదితరులు పాల్గొని, ఈ అవగాహన కేంద్రంలో మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలి అని ఆసక్తిగల మహిళలకు లోన్స్ గురించి బిజినెస్ గురించి అవగాహన కలుగజేసి ప్రోగ్రాంను జయప్రదం చేశారు.




# నిర్మల్ మున్సిపల్ కమిషనర్ గా జగదీశ్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..**నిర్మల్ మున్సిపల్ కమిషనర్ గా జగదీష్ గౌడ్ గురువారం సాయంత్రం పదవి బాధ్యతలను స్వీకరించారు.ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన మొహమ్మద్ ఖమర్ అహ్మద్ రాయికల్ కు బదిలీపై వెళ్లారు. జగిత్యాల జిల్లా రాయికల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ గౌడ్ ను ప్రభుత్వం ఇటీవల నిర్మల్ కమిషనర్ గా బదిలీ చేసింది. కమిషనర్ జగదీష్ గౌడ్ కు,తాజా మాజీ దంపతుల కౌన్సిలర్ తౌహీద్ ఉద్దీన్,స్వాగతం పలికారు

# వేల గొంతులు – లక్షల డబ్బులు మహా ప్రదర్శన

## వాల్ పోస్టర్, కరపత్రం విడుదల








**సంగారెడ్డి జనవరి 31 ప్రజ బలం ప్రతినిధి:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ అధ్యక్షతన వేల గొంతులు లక్షల డబ్బుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు, మరియు కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేల గొంతులు – లక్షల డప్పులు విజయవంతం చేయాలి. మన జిల్లా నుండి అన్ని అనుబంధం సంఘాలు పెద్దఎత్తున హైదరాబాద్ కు తరలిరావాలి. అందరము భాగస్వాములమై అయి విజయవంతం చేద్దాము.. ఈ కార్యక్రమంలో పెద్ద గీత మాదిగ మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు, అబ్రహం మాదిగ ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు, ముప్పారం ప్రకాష్ మాదిగ, సాహసం రాష్ట్ర అధ్యక్షులు, మాతంగి చిరంజీవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సడకుల కృష్ణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు, రామ్ చందర్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎంజెఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్, గంధగళ్ళ వీరయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా గౌరఅధ్యక్షులు, ముత్తర గళ్ళ రాజు మాదిగ, గందగల్ల ప్రసాద్ మాదిగ, సంగమేశ్వర్ మాదిగ, అమృత్ మాదిగ, మొగులయ్య మాదిగ, నవీన్ మాదిగ, రవి మాదిగ, గంగేరి శ్రీనివాస్ మాదిగ, నవాజ్ మాదిగ, జార్జ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గడప దేవేందర్ జన్మదిన వేడుకలు...

### హైదరాబాదులోని గద్దర్ 77 జయంతి సందర్భంగా పాల్గొన్న గడప దేవేందర్...

### తూప్రాన్ ముద్దుబిడ్డ గద్దర్ అడుగుజాడలో నడుచుకుంటాం – మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందరు




**గజ్వేల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :–** మెదక్ జిల్లా తూప్రాన్ ముద్దుబిడ్డ గద్దర్ అన్న 77వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ జన్మదిన వేడుకలు కూడా జరుపుకున్నారు.

అదేవిధంగా పలువురు సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈరోజు తూప్రాన్ ముద్దుబిడ్డ గద్దర్ అన్న జయంతి

నా జన్మదిన ఒకటే రోజు ఉండడం నా యొక్క అదృష్టంగా భావి స్తున్నాడు ఆయన జయంతి రోజు నాడు నేను కూడా జన్మదిన వేడుకలు మీ మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషకరమని అలాగే అడుగు జడలో నడుచుకుంటామని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని గడప దేవేందర్ మాట్లాడుతూ తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వివిద సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు మత్స్యశాఖ డైరెక్టర్

గడప దేవేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాసేవకై అంకితమైన దేవేందరు ను అభినందిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరింత ఉన్నత పదవులు పొందాలని దేవేందర్ పై దేవుని యొక్క ఆశీర్వాదాలు ఉండి మరింత ఉన్నతమైన రావాలని పలువురు భర్తలు తెలిపారు.

# సమాజాభివృద్ధిలో పత్రికలదే కీలకపాత్ర

### తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 31:** సమాజాభివృద్ధిలో పత్రికలదే కీలకపాత్రని ఈసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ అన్నారు. శనివారం తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ఆ సమస్యలను పరిష్కరించేలా తెలంగాణ పత్రిక కృషి చేస్తుందన్నారు. తెలంగాణ పత్రిక మరింత అభివృద్ధి చెంది సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభిమానాలను చూరగొనాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రజల్లోకి వాస్తవాలను తెలియజేస్తూ కీలక పాత్ర పోషిస్తున్నటువంటి పాత్రికేయులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక ఆర్సి రవి, సత్తన్న, రాజు, మల్లేష్, గని, రమేష్, శేఖర్, రమేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com